

## రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ లను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త డిసెంబర్ 13


శనివారం సాయంత్రం ఆమె ఆదివారం నిర్వహించనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ల పై టెలి కాన్ఫరెన్స్

2వపేజీలో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 14, డిసెంబర్ 2025 16 పేజీలు



# రెండో విడతకు.. రెడీ

**ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి**

**గ్రామాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది**

**ఉమ్మడి జిల్లాలో 542 గ్రామపంచాయతీలకు, 44 87 వార్డు స్థానాలకు నేడే పోలింగ్**

**ఇప్పటికే 71 గ్రామపంచాయతీలు 891 వార్డు స్థానాలు ఏకగ్రీవం**

**ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్**





**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అధికారులు పూర్తిస్థాయిలో సిద్ధమయ్యారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు అవసర మైన ఏర్పాట్లన్నీ పూర్తిచేసిన అధికారులు, పోలింగ్ సజావుగా సాగేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు చేరుకుని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పర్య వేక్షిస్తు న్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట జిల్లాలో 8 మండలాలు ,నల్గొండ జిల్లాలో 10 మండలాలు, యాదాద్రి జిల్లాలో ఐదు మండలాల్లో నేడు పోలింగ్ జరగనుంది . రెం డో విడత యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పోచంపల్లి మండలంలో 21 గ్రామ పంచాయతీల్లో, భువనగిరి మండలంలో 33 గ్రామ పంచాయతీలో, బీబీనగర్ మండలంలో 31 గ్రామ పంచాయతీలో, రామన్నపేట మండలంలో 23 గ్రామ పంచాయతీల్లో, వలిగొండ మండలంలో 37 గ్రామపంచాయతీలో ఎన్నికలు జరగనున్నాయి.

2 లో..



2 లో..

## రెండవ విడత పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్లు

**నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో 18 మండలాల్లో నేడు పోలింగ్**

**పటిష్ట బందోబస్తు ఏర్పాటు**

**బందోబస్తును పర్యవేక్షించిన ఎస్పీలు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట, నల్లగొండ జిల్లాలలోని 18 మండలాలలో నేడు రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం ప్రతి మండల కేంద్రంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ ఏర్పాటు చేసి పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ అందజేశారు. నిర్ణయించిన రూట్ మ్యాప్ ప్రకారం సిబ్బంది గట్టి బందోబస్తు నడుమ ఆయా గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలకు సాయంత్రానికి చేరుకున్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్

## తొలి విడత ఎన్నికలపై పార్టీ, వ్యక్తిత్వం, డబ్బు ప్రభావం

**మెజార్టీ సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ దక్కినా వెలితే**

- సర్పంచ్ ఒక పార్టీ , ఉపసర్పంచ్ మరో పార్టీ
- విన్నూత తీర్పునిచ్చిన ఓటర్లు
- తలలు పట్టుకుంటున్న అభ్యర్థులు
- అంతర్మథనంలోఓటమి అభ్యర్థులు..
- అధికార పార్టీకి ధీటుగా కొన్ని మండలాల్లో బిఆర్ఎస్ స్థానాలు కైవాసం
- కొంపముంచుతున్న క్రాస్ ఓటింగ్



2 లో..

# రెండో విడతకు రెడీ

(మొదటి పేజీ తరువాయి..)

ఈ విడతలో ఉమ్మడి జిల్లాలోని 542 గ్రామపంచాయతీలకు, 4,487 వార్డు స్థానాలకు నేడు పోలింగ్ జరగనుంది. గ్రామ స్థాయి ప్రజాస్వామ్యానికి ఇది అత్యంత కీలకమైన దశగా అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, ఇప్పటికే 71 గ్రామపంచాయతీలు, 891 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషంగా మారింది. దీంతో అనేక గ్రామాల్లో ఎన్నికల ఖర్చు, ఉద్రిక్తతలు తగ్గాయని అధికారులు భావిస్తున్నారు.కట్టుదిట్టమైన భద్రత, పకడ్బందీ ఏర్పాట్లు... పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. సమస్యాత్మకంగా గుర్తించిన కేంద్రాల్లో అదనపు బలగాలను మోహరించారు. వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కోడ్ అమలుపై ప్రత్యేక నిఘా కొనసాగుతుండగా, అక్రమ నగదు, మద్యం తరలింపును అడ్డుకునేందుకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు.పోలింగ్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి..నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలను ముందుగానే ఏర్పాటు చేశారు. ఎలాంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామగ్రిని ముందే తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణ...ఎన్నికల నిర్వహణను జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కర్ రావులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల సందర్శన, అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, చిన్న లోపం కూడా తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి.

ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగడమే ప్రభుత్వ లక్ష్యం" అని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామాల్లో ఉత్కంఠ, ఓటర్లలో ఉత్సాహం...గ్రామాల్లో ఎన్నికల వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. అభ్యర్థులు చివరి క్షణం వరకు ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. మరోవైపు, ఓటర్లలో కూడా తమ గ్రామాభివృద్ధికి సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలనే ఆసక్తి స్పష్టంగా కనిపిస్తోంది. అధిక పోలింగ్ నమోదవుతుందనే అంచనాలతో అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. గ్రామ స్థాయిలో పాలనకు దిశానిర్దేశం చేసే ఈ ఎన్నికలు ఉమ్మడి జిల్లాలో రాజకీయంగా కీలకమైన మలుపుగా భావిస్తున్నారు. పోలింగ్ ప్రశాంతంగా పూర్తై, ప్రజల తీర్పు స్పష్టంగా వెలువడాలని అధికారులు, ప్రజాప్రతినిధులు ఆకాంక్షిస్తున్నారు.

# తొలి విడత ఎన్నికలపై పార్టీ వ్యక్తిత్వం, డబ్బు ప్రభావం

## మెజార్టీ సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ దక్కినా వెలితే

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలు జిల్లా రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చకు దారి తీశాయి. పార్టీలు బలపర్చిన అభ్యర్థులకే పరిమితమవుతుందన్న అంచనాలను తలకిందులు చేస్తూ, ఈ ఎన్నికల్లో వ్యక్తిగత ఇమేజ్, స్థానిక ప్రభావం, డబ్బు ప్రభావమే కీలకంగా మారాయి. ఓటర్లు ఇచ్చిన తీర్పు సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా ఉండటంతో అభ్యర్థులు, పార్టీ నేతలు తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది.

**సర్పంచ్ ఒక పార్టీ.. ఉపసర్పంచ్ మరో పార్టీ....**

ఈ ఎన్నికల ప్రత్యేకత ఏమిటంటే, అనేక గ్రామాల్లో సర్పంచ్ ఒక పార్టీకి, ఉపసర్పంచ్ మరో పార్టీకి దక్కడం. దీని వెనుక స్పష్టమైన ఓటర్ మైండ్‌సెట్ కనిపిస్తోంది. గ్రామ అభివృద్ధికి ఎవరు పనికొస్తారో వారికే ఓటన్న భావనతో ఓటర్లు వ్యూహాత్మకంగా ఓటింగ్ చేసినట్టు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇది పార్టీలకు హెచ్చరికగా మారింది.

**మెజార్టీ సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోకి...**

ఉమ్మడి జిల్లాలో తొలి విడత పోలింగ్ ఫలితాల్లో కాంగ్రెస్ 377 స్థానాలు,బీఆర్ఎస్ 186 స్థానాలు,బీజేపీ 9 స్థానాలు, సీపీఐ, సీపీఎం 11 స్థానాలు ఇతరులు 30 స్థానాలు, కాంగ్రెస్ రెబల్స్ 17 స్థానాలు కైవసం చేసుకున్నాయి. సంఖ్యాపరంగా కాంగ్రెస్ ముందంజలో ఉన్నప్పటికీ, రెబల్స్ గెలుపు, క్రాస్ ఓటింగ్ ప్రభావం ఆ పార్టీకి అంతర్గతంగా ఇబ్బందికరంగా మారింది.

**క్రాస్ ఓటింగ్‌తో పార్టీల లెక్కలు తారుమారు...**

ప్రత్యేకంగా కొన్ని మండలాల్లో క్రాస్ ఓటింగ్ పార్టీ అంచనాలను కొంపముంచింది. అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటు పడుతుందన్న భావన ఉన్న గ్రామాల్లో కూడా అనూహ్య ఫలితాలు వచ్చాయి. కొన్నిచోట్ల అధికార పార్టీ అభ్యర్థులు ఓడిపోగా, మరికొన్ని చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు కాంగ్రెస్‌కు ధీటుగా నిలిచి స్థానాలను కైవసం చేసుకున్నారు.డబ్బు ప్రభావం పెరిగిందా?.. గ్రామస్థాయిలో ఈసారి డబ్బు రాజకీయాల ప్రభావం ఎక్కువగా కనిపించిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రచారంలో ఖర్చు పెరగడం, ఓటర్లను ఆకర్షించేందుకు వివిధ మార్గాలు అనుసరించడంపై ఓటమి పాలైన అభ్యర్థులు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో, డబ్బు ఉన్నా ప్రజల్లో విశ్వాసం లేని అభ్యర్థులు ఓడిపోవడం గమనార్హం.ఓటమి అభ్యర్థుల్లో అంతర్మథనం.. ఓటమి పాలైన అభ్యర్థులు తమ ఓటమిపై అంతర్మథనంలో ఉన్నారు.పార్టీ పేరు ఉంటే సరిపోదు,గ్రామంలో నిరంతరం అందుబాటులో ఉండాలి, ప్రజల సమస్యలపై స్పందించాలన్న విషయాలు ఈ ఫలితాలతో మరోసారి రుజువయ్యాయి.

**భవిష్యత్ రాజకీయాలకు సంకేతాలు...**

ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే స్థానిక సంస్థల తదుపరి విడతలకు మాత్రమే కాకుండా, భవిష్యత్ శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలకు కూడా దిశానిర్దేశం చేసే అవకాశముంది. పార్టీలు ఇకపై అభ్యర్థుల ఎంపికలో మరింత జాగ్రత్త వహించక తప్పదన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.మొత్తంగా తొలి విడత పంచాయతీ ఎన్నికలు ఓటర్ల రాజకీయ పరిణతి, స్థానిక అవసరాలపై అవగాహనను చాటాయి. పార్టీ గుర్తులకన్నా వ్యక్తిగత పనితీరు, నమ్మకం, స్థానిక ప్రభావమే గెలుపుకు మార్గం అన్న స్పష్టమైన సంకేతాన్ని ఈ ఎన్నికలు ఇచ్చాయి.

# రెండవ విడత పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్లు

(మొదటి పేజీ తరువాయి..)

నందలాల్ పవర్ జిల్లాలోని నడిగూడెం, మునగాల, చివ్వెంల మండల కేంద్రాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించారు. పలు సూచనలు చేశారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాడుగుల పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించారు. అధికారులతో మాట్లాడారు. పోలైన బ్యాలెట్ భద్రత బాధ్యత పూర్తిగా స్టేజ్ టు రిటర్నింగ్ ఆఫీసర్లపై ఉందన్నారు. కౌంటింగ్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నిర్దేశించిన సమయానికి కౌంటింగ్ ప్రారంభించాలన్నారు. ఫలితాల వెల్లడిలో జాప్యం చేయవద్దన్నారు. నల్లగొండ జిల్లాలోని 10 మండలాల్లో 250 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. సుమారు 5000 మంది సిబ్బందిని రెండో విడత పోలింగ్లో వినియోగించుకున్నట్లు తెలిపారు. వెబ్ కాస్టింగ్ తో పాటు మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశామన్నారు. నల్లగొండ జిల్లాలోని అడవిదేవులపల్లి, అనుమల, దామరచర్ల, మాడుగులపల్లి, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురవరం, వేములపల్లి మండలాలలోని 281 గ్రామపంచాయతీలలో పోలింగ్ జరుగుతుందన్నారు. 2418 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నల్లగొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ దామరచర్ల లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఒక్కొక్క మండలంలో 200 మంది చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందిని నియమించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి మండలానికి ఒక డిఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్లు విభజించి సమస్యలు తలెత్తకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సీఐ, ఎస్సై స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు. సున్నితమైన, అతి సున్నితమైన గ్రామాలను పోలింగ్ కేంద్రాలను గుర్తించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించరని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న 100 కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సూర్యాపేట జిల్లాలో నడిగూడెం, మోతె, చివ్వెంలా, అనంతగిరి, చిలుకూరు, కోదాడ, మునగాల, పెన్పహాడ్ మండలాలలోని 181 గ్రామపంచాయతీలు, 1628 వార్డులకు పోలింగ్ జరుగుతుందన్నారు. 181 గ్రామపంచాయతీలలో 23 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా 158 గ్రామపంచాయతీ సర్పంచులకు పోలింగ్ జరగనుంది. అదేవిధంగా 1628 వార్డులకు గాను 339 వార్డులు ఏకగ్రీవం కాగా 1287 వార్డులకు పోలింగ్ జరగనుంది. 1462 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేడు ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం ఒంటిగంటకు పోలింగ్ ముగియగానే రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రారంభిస్తారు. కౌంటింగ్ సిబ్బందికి కలెక్టర్లు పలు సూచనలు ఇచ్చారు. సూర్యాపేట జిల్లాలో 1901 ప్రిసైడింగ్ అధికారులను, 2429 ఓపీఓలను పోలింగ్ నిమిత్తం నియమించారు. సూర్యాపేట జిల్లాలోని అనంతగిరి మండలం వాయిల సింగారం సర్పంచ్ బరిలో 8 మంది అభ్యర్థులు ఉండగా ఇక్కడ నోటాతో కలిపి బ్యాలెట్ పేపర్ పై 9 గుర్తులు ఉన్నాయి. 10 వార్డుల్లో 31 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మోతె గ్రామంలో ఏడుగురు అభ్యర్థులు పోటీ పడుతుండగా నోటతో కలిపి బ్యాలెట్ పేపర్ పై 8 గుర్తులు ఉంటాయి. నడిగూడ మండలం కరివిరాల గ్రామంలో ఐదుగురు అభ్యర్థులు సర్పంచ్ పోటీలో ఉన్నారు. రెండో విడత పోలింగ్ సందర్భంగా జిల్లాలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. రెండో విడత ఎన్నికల బందోబస్తుకు హాజరయ్యే సిబ్బందికి చివ్వెంల మండల పరిధిలో ఎస్పీ నరసింహ పలు సూచనలు చేశారు. విధుల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. లెక్కింపు సందర్భంగా అనుమతి కలిగిన ఏజెంట్లను మాత్రమే అనుమతించాలన్నారు. అదేవిధంగా పెన్పహాడ్ మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ఎస్పీ మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో అధికారులతో సమన్వయంతో ఉండాలని స్ట్రైకింగ్ ఫోర్స్ రూట్ మొబైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాల సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలన్నారు. సీసీ కెమెరాలతో పోలింగ్ను నిరంతరము పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. రహస్య పద్ధతిలో ఓటు వేయాలని ఎస్పీ సూచించారు. ఇద్దరు అదనపు ఎస్పీలు 8 మంది డిఎస్పీలు 15 మంది ఇన్స్పెక్టర్లు 50 మంది ఎస్ఐలు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు హెడ్ కానిస్టేబుల్స్ కానిస్టేబుల్స్ హోంగార్డ్స్ మొత్తం 1500 మందినితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రత్యేక బలగాలు స్ట్రైకింగ్ ఫోర్స్ స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ రూట్ మొబైల్స్ విధుల్లో ఉంటారని ఎస్పీ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, సిబ్బందికి ఇబ్బంది కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించారు.

# రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ లను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించారు. ఏలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ప్రతి 200 ఓట్లకు ఒక కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు చేయాలని, ఇందుకు గాను తక్షణమే కౌంటింగ్ కోసం ఒక పెద్ద రూమును ఎంపిక చేయాలని ,ఇందుకు సంబంధించిన లే అవుట్ ను తక్షణమే తయారు చేసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



తప్పవని, అవసరమైతే సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎక్కడైనా రీ కౌంటింగ్ సమస్య వస్తే కౌంటింగ్ పూర్తయిన 15 నిమిషాలలో రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాల్సి ఉంటుందని , రీకౌంటింగ్ నిర్వహించాల, వద్ద అన్నది పూర్తిగా స్టేజ్2 ఆర్ఓపై ఆధారపడి ఉంటుందని, రీ కౌంటింగ్ కు వచ్చిన పిర్యాదుకు స్టేజ్ 2 ఆర్ ఓ రీకౌంటింగ్ కు సమ్మతిస్తున్నది లేదా తిరస్కరిస్తున్న విషయాన్ని రాతపూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటించాలని, ఫలితాలు ప్రకటనలో జాప్యం చేయవద్దన్నారు. కౌంటింగ్ సమయంలో టేబుల్ కు టేబుల్ కు మధ్య అట్ట పెట్టే అడ్డుగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పోలైన బ్యాలెట్ పత్రాల పూర్తి బాధ్యత స్టేజ్ టు ఆర్ ఓదేనని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సీల్ చేసి బుట్టలో కట్టి ఉంచాలన్నారు. పోలైన ఓట్లు, వినియోగించని బ్యాలెట్లు అన్నింటిని ఎస్కార్ట్ తో ఎం పి డి ఓ లు ఎస్ టి ఓ లో జమ చేయాలన్నారు. అలాగే రిసెప్షన్ సెంటర్లో. మెటీరియల్ ట్యాలీ అయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంపీడీవోలపై ఉందని అన్నారు. పోలింగ్ ను సైతం సవ్యంగా నిర్వహించేలా చూడాలని, పోలింగ్ కేంద్రాలలో పురుష ఓటర్లకు, మహిళ ఓటర్లకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రంలో ఓట్లు వేసేటప్పుడు ముగ్గురు మాత్రమే లోపల ఉండేలా చూసుకోవాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీల వద్ద కాకుండా హాల్ మధ్యలో ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిపిఓ వెంకయ్య, స్టేజ్ 2 ఆర్వోలు ,ఎంపీడీవోలు, తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం

## 12మంది అధికారుల సస్పెండ్

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఈనెల 11వ తేదీన నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్ అభ్యర్థికి పోలైన బ్యాలెట్ పేపర్లు శుక్రవారం మురుగు కాల్వలో లభ్యమైన ఘటన తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనకు బాధ్యులుగా గుర్తించిన 12 మంది ఎన్నికల అధికారులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం సస్పెండ్ చేశారు. ఈ ఘటన వెలుగులోకి వచ్చిన శుక్రవారం రాత్రే ఎన్నికల స్టేజ్2 అధికారి విజయ్‌కుమార్‌ను అధికారులు సస్పెండ్ చేయగా, శనివారం చిట్యాల ఎంపీడీఓ ఎస్.పి జయలక్ష్మితో పాటు సంబంధిత పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహించిన మరో 10 మంది పోలింగ్ అధికారులపై కూడా వేటు పడింది. ఎన్నికల విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించడమే కాకుండా, పోలైన బ్యాలెట్ పేపర్లు మురుగుకాల్వలో లభ్యమైన ఘటనకు ప్రత్యక్షంగా బాధ్యత అధికారులదేనని జిల్లా యంత్రాంగం నిర్ధారించింది. ఈమేరకు వారందరినీ సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న 12 మంది అధికారులను ఒకేసారి సస్పెండ్ చేయడంతో జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. ఈనేపథ్యంలో చిన్నకాపర్తి గ్రామంలో పోటీ చేసిన అభ్యర్థులకు సంబంధించిన పోలింగ్ ఏజెంట్లను కూడా నల్గొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి ఎన్నికల రోజు జరిగిన సంఘటనపై ఆయన చిట్యాల పోలీస్ స్టేషన్ లో విచారించారు. ఈఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి బాధ్యులను, బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన వడ్డేపల్లి గోపాల్ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న బీజేపీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన కాసోజు శంకరాచారి శనివారం మృతుడి నివాసానికి వెళ్లి గోపాల్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం గోపాల్ కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల శ్రీనివాస్, కృష్ణమాచారి, బి. పిల్లలమర్రి రమేష్, నాని, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గయ్య మృతదేహానికి సీపీఎం నాయకుల ఘన నివాళి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు మాదగోని దుర్గయ్య అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతి చెందగా ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్టా నగేష్ పార్టీ శ్రేణులతో కలిసి ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి దుర్గయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించి నినాదాలు చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గయ్య సీపీఎం గ్రామశాఖ కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో పీపుల్స్ వార్ తాళ్ళవెల్లంలలో ప్రజా కోర్టు పేరుతో తీవ్రంగా కొట్టి బెదిరించినా బెదరని నాయకుడని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు పామనగుళ్ళ అచ్చాలు, సీఐటీయూ జిల్లా నాయకులు మాదగోని భిక్షపతి, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, నకిరేకంటి రాములు, పామనగుళ్ళ ధశరథ, కట్ట వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్లకు ఘన సన్మానం

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**



ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్లుగా గెలుపొందిన చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ఓన్లీ మాస్.. నో క్లాస్ వాట్సాప్ సమూహం సభ్యులైన మంకాల లింగస్వామి, నాతి కిరణ్‌లను ఆసమూహం సభ్యులు శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సమూహం సభ్యులు నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లు గ్రామ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓన్లీ మాస్.. నో క్లాస్ వాట్సాప్ సమూహం సభ్యులు నాతి మల్లేష్, అరూరి శ్రీశైలం, దేశబోయిన నరసింహ, వట్టిపల్లి మల్లేష్, అంతటి రాజు, పబ్బు గిరి ప్రసాద్, సర్దార్ సైదులు గౌడ్, పల్లె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సుంకెనపల్లి ఉపసర్పంచ్‌గా కొసనం శేఖర్‌రెడ్డి ఎన్నిక

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామ ఉపసర్పంచ్‌గా కొసనం శేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మద్దతు తెలిపి, తన ఎన్నికకు సహకరించిన సహచర వార్డు సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామ సర్పంచ్ ఆవుల సునీత యాదయ్యకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వృథా చేయకుండా, వారి ఆశలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తిని కలిసిన మేడి హరికృష్ణ

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**



ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన మేడి హరికృష్ణ శనివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నార్కట్ పల్లిలోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన హరికృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో తన గెలుపుకు పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు అందించిన సహకారానికి మేడి హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వట్టిమర్తి గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## నేరాలు-దారుణాలు

# సాగునీటి సమస్య పరిష్కరించాలని మండల వాసులు

**మంగపేట డిసెంబర్13, ప్రభాతవార్త.**



మంగపేట మండలంలోని పూరేడిపల్లి గ్రామ రైతులు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబుని శనివారం కలసి గ్రామాలలోని సాగునీటి సమస్యను చెప్పడం జరిగింది మల్లూరు ప్రాజెక్టులోని లాకులు వద్ద 25 మీటర్ల లోతు ఉన్న కారణంగా లాకులు వద్ద చెత్తాచెదారం నిండి నీళ్లు కాలువలకు రాకపోవడం జరుగుతుందని రైతులు లక్ష్మణ్ బాబుకి వివరించారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ బాబు వెంటనే స్పందించి ములుగు జిల్లా కలెక్టర్ తో ఫోన్లో పరిస్థితిని వివరించి రైతుల పంట పొలాలు నీళ్లు అందని పరిస్థితి ఉన్నది కాబట్టి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపి లాకు లను క్లియర్ చేయాల్సిందిగా కలెక్టర్ ని కోరడం జరిగినది.అయన వెంట మంగపేట పిఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ తదితరులు ఉన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కాకులమర్రి శ్రీలతను సన్మానించిన అయ్యప్ప స్వాముల బృందం

**ప్రభాతవార్త ఏటూరునాగారం డిసెంబర్ 13,** ఏటూర్ నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన కాకుల మర్రి శ్రీలత లక్ష్మీ నరసింహారావును తన నివాసంలో శనివారం శివాలయం అయ్యప్ప స్వామి కుటిరం స్వాములు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వాములు వారి కుటీరం వద్ద త్రాగునీటి కొరకు బోరు,, రోడ్డు ,ప్రహరీ గోడ, మరుగుదొడ్లు, కనీస వసతులను ఏర్పాటు చేయాలని కోరగా, వారు తక్షణమే స్పందించి వీలు అయినంత త్వరలోనే వసతులు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అయ్యప్పలు గురుస్వామి పాలకుర్తి పాపయ్య, బట్ట నర్సింహారావు ( బిరా బిరా),కునారపు సత్యం, వసంత రమేష్, బట్ట నవీన్, రామెల్ల గోపి, తిప్పన బోయిన నాగరాజు, పెద్దబోయిన ఆనంద్, కునారపు యోగి,చింతల విజయ్, చింటూ, కూరుకు సాంబయ్య, మాచర్ల శ్రీకాంత్, గణపతి, రంజిత్, రాములు, ప్రవీణ్, సర్దార్, రవితేజ, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో భక్తుల సందడి

**మంగపేట డిసెంబర్13, ప్రభాతవార్త.**

మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీ నృసింహాస్వామి దేవస్థానంలో శనివారం కావడంతో ఇతర జిల్లాల నుండి, స్థానిక భక్తులు రావడంతో ఆలయ ప్రాగనం కిక్కిరిసి పోయింది. సెలవు రోజులు శని, ఆదివారాల్లో విశేష పూజలు, తైలాభిషేకం, సర్వదర్శనం, అలంకరణ ఉండటంతో స్వామివారిని చూడటానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని పూజారులు తెలుపుతున్నారు భక్తులకు ప్రసాదం వితరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు ముక్కాముల రాజశేఖర్ శర్మ, ఈశ్వర్ చందు శర్మ, పవనా చార్యులు, వెంకటనారాయణ శర్మ, రాజు శర్మ, శివరాజు సిబ్బంది సుధీర్ కుమార్, సీతారాములు, అజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధం..

## జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్.

... కోదాడ, డిసెంబర్ 13, ప్రభాతవార్త :





జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేయనైనదని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కోదాడ, మండలానికి సంబంధించి స్థానిక సీసీ రెడ్డి కాన్వెంట్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ మండలంలో 16 గ్రామ పంచాయతీలకు గాను 2 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయినవని, మిగతా 14 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఇందు కొరకు 138 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడినాయన్నారు. పి ఒలు, ఏపీవోలు పోలింగ్ సామాగ్రిని, బ్యాలెట్ బాక్స్ లను బ్యాలెట్ పేపర్లను జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని , బ్యాలెట్ పేపర్ల క్రమ పద్ధతిలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలన్నారు. సిబ్బంది అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగినదని వారికి కేటాయించిన గ్రామపంచాయతీ పోలింగ్ స్టేషన్లకు జోనల్ ఆఫీసర్ తో వెళ్లి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని అక్కడ రాత్రి బస చేయాలని, సాయంత్రం సంబంధిత పోలింగ్ కేంద్రానికి చేరుకోగానే ఆ పోలింగ్ స్టేషన్ ను క్షుణ్ణంగా పరిశీలించి పోలింగ్ కు అనుకూలంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ నిర్వహించాలని, .పోలింగ్ కేంద్రాల పరిధిలో శాంతి, భద్రతలకు విఘాతం కలగకుండా చూసుకోవాలని, ఏవైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు మండల టీంకు లేదా జిల్లా టీమ్ కు సమాచారం అందిస్తే అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. పోలింగ్ తదుపరి మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేపట్టాలని, మధ్యాహ్నం 1 గంట తరువాత ఇంకా ఓటర్లు లైన్ లో ఉంటె వారికి టోకెన్ లు కేటాయించి ఓటు వేయించాలని, ఓట్ల లెక్కింపు సందర్భంగా పెద్ద గ్రామపంచాయతీ లలో ఓటర్లు ఎక్కువ ఉంటే లెక్కింపుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రం దూరంగా ఉన్నట్లయితే స్టేజ్ ॥ ఆర్ ఓ లు పోలీస్ ఎస్కార్ట్ తో బ్యాలెట్ బాక్సులు తరలించాలని, కౌంటింగ్ జరుగునప్పుడుపోలింగ్ ఏజెంట్లకు, కౌంటింగ్ టేబుల్ కు మధ్య దూరం పాటించాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఓట్ల లెక్కింపు పూర్తయిన పిదప స్టేజ్॥ రిటర్నింగ్ ఆఫీసర్లు ఫలితాలు వెల్లడించే ముందు జిల్లా ఎన్నికల అధికారి, జనరల్ అబ్జర్వర్ అనుమతి తీసుకొని తుది ఫలితాలు ప్రకటించాలని తెలిపారు. ఇట్టి అనుమతి కొరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక ఎలక్షన్ సెల్ విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి ఎలక్షన్ సెల్ లో ఉదయం పోలింగ్ ప్రారంభం నుండి అధికారులు అందుబాటులో ఉంటారని ఎలక్షన్ సెల్ కు ఫోన్ కాల్ ద్వారా , వాట్సాప్ మెసేజ్ ద్వారా అనుమతి తీసుకొని ఫలితాలు ప్రకటించాలన్నారు. ఎలక్షన్ ప్రక్రియ పూర్తయిన పిదప బ్యాలెట్ పోల్ ఓట్లు, వాడని కవర్లు, మెటీరియల్ ఏమైనా ఉన్నట్లయితే జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాలని, ఎన్నికల సిబ్బంది బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించి రెండవ విడత పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్లు సతీష్, శ్రీనివాస్ ఆర్డిఓ సూర్యనారాయణ, ఎంపీడీవో ఇషాక్ హుస్సేన్, తహసీల్దార్ వాజిద్ అలీ పాల్గొన్నారు.

## వ్యవధిపై వ్యతిరేకత

నడిగూడెం, డిసెంబర్ 13, ప్రభాతవార్త :

పదవ తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్ పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కొక్క పరీక్షకు మధ్య వ్యవధి మూడు నుంచి నాలుగు రోజులు ఇవ్వడంతో ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు నెల రోజులపాటు జరిగే విధంగా షెడ్యూల్ ప్రకటించారు. నెల రోజులపాటు పరీక్షలు నిర్వహించడంపై పెదవి విరుస్తున్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు ఉపాధ్యాయ సంఘాలు యోచిస్తున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం పరీక్షల టైం టేబుల్ పై ముఖ్యమంత్రిని కలిసేలా ప్లాన్ చేస్తున్నారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకే పరీక్షల టైం టేబుల్ మార్పులు చేశామని విద్యాశాఖ అధికారులు అంటున్నప్పటికీ పలు ఉపాధ్యాయ సంఘాలు మాత్రం వ్యతిరేకిస్తున్నాయి. సీబీఎస్ఈ కూడా ఇదే పద్ధతిలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పలు రాష్ట్రాల్లో కూడా ఎస్ఎస్సి బోర్డులు ఈ పద్ధతినే అనుసరిస్తున్నాయని తెలుస్తుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు నూతన మార్పులు చేసి పరీక్షల టైం టేబుల్ రూపొందించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఒక్కొక్క పరీక్షకు మధ్య నాలుగైదు రోజుల పాటు వ్యవధి ఇస్తే విద్యార్థులకు నష్టం జరుగుతుందని అంటున్నారు. ప్రభుత్వము ఈ విషయమై పునరాలోచన చేయాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు.

## సీనియర్ న్యాయవాది కి మాతృ వియోగం

మునగాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త :



మండల పరిధిలోని రేపాల గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది యలక సుధాకర్ రెడ్డి మాతృమూర్తి శకుంతల(80) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల కోదాడ బార్ అసోసియేషన్ తమ ప్రగా ఢసంతాప,సానుభూతిని తెలిపారు .బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శకుంతల మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ శకుంతల వెంకటరెడ్డి రేపాల గ్రామంలో ప్రజలకు ఎంతో సేవ చేశారని, ఆమె భర్త జుతిపీ గా సేవలు అందించారని వారి సేవలను కొనియాడారు ,వారి ఇద్దరు కుమారులను లాయర్ గా,టీచర్ గా ప్రయోజకులను చేశారన్నారు. సీనియర్ న్యాయవాది సుధాకర్ రెడ్డి మాతృవియోగం జరగడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, సీనియర్ న్యాయవా దులు పాలేటి నాగేశ్వరరావు, పగడాల రామచంద్రారెడ్డి, టి.హను మంతరావు, ఈదు లకృష్ణయ్య,కాకర్ల వెంకటేశ్వరరావు, నాళం.రాజన్న, బెల్లంకొండ గోవర్ధన్, హుస్సేన్, నవీన్,జక్కుల వీరయ్య,తాటి మురళి,బి.అవినాష్,ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణకు సామాగ్రి పంపిణీ

మునగాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త :



మండలంలో నిర్వహిస్తున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సామాగ్రి శనివారం పంపిణీ చేశారు. ఈ పంపిణీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 202 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో 36934 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు.21 గ్రామ పంచాయతీలకు 57 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ బరిలో ఉన్నట్లు తెలిపారు. ఓటర్లు ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి ఒంటి గంట సమయం వరకు ఓటింగ్ జరుగుతున్నట్లు చెప్పారు. మండలంలో నిర్వహించే ఈ ఎన్నిక కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల నిర్వహణ లో రూట్ ఆఫీసర్లు పీవోలు ఓపివోలు పాల్గొన్ననున్నట్లు పేర్కొన్నారు.




## పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం





నడిగూడెం, డిసెంబర్ 13, ప్రభాతవార్త :

నడిగూడెం మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. శనివారం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ మెటీరియల్ ను ఎన్నికల సిబ్బందికి పంపిణీ చేశారు. మండలంలో 16 గ్రామపంచాయతీలకు గాను బృందావనపురం గ్రామపంచాయతీ ఏకగ్రీవమైనది. మిగిలిన 15 గ్రామ పంచాయతీలలో నేడు పోలింగ్ జరగనుంది. మండలంలో 148 వార్డులు ఉన్నాయి.22,862 మంది ఓటర్లు మండలంలో ఉన్నారు. పోలింగ్కు మండల వ్యాప్తంగా 550 మంది సిబ్బందిని నియమించారు. సిబ్బంది అంతా శనివారం సాయంత్రానికి ఆయా గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పటిష్ట బందోబస్తు నడుమ సిబ్బంది పోలింగ్ మెటీరియల్తో కేంద్రాలకు చేరుకున్నారు. ఒక డీఎస్పీ, ఇద్దరు సిఐలు, ఆరుగురు ఎస్సై లు, వందమంది కానిస్టేబుల్స్ తో మండల వ్యాప్తంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేక ఫోర్స్ ఏర్పాటు చేశారు. నేడు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం ఒంటిగంటకు పోలింగ్ ముగియగానే రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, తాసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎస్సై అజయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

నడిగూడెం, డిసెంబర్ 13, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం నడిగూడెంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజలు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో 8 మండలాలలోని ఏకగ్రీవమైన పంచాయతీలు కాకుండా 158 గ్రామపంచాయతీలు, 1460 వార్డులకు ఎన్నికలు నేడు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1462 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని పోలింగ్ సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చి విధులు కేటాయించామన్నారు. వార్డు సభ్యుల ఫలితాలను సంబంధిత స్టేజి 2 ఆర్వోల ఆధ్వర్యంలో డెకరేషన్ చేసి ఫలితాలను వెల్లడిస్తారని తెలిపారు. ఫలితాలు ప్రకటించిన వెంటనే ఉపసర్పంచుల ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మన్సూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

నడిగూడెం, డిసెంబర్ 13, ప్రభాతవార్త :

ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్ఐ అజయ్ కుమార్ అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. సున్నితమైన అతి సున్నితమైన గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సమస్య ఆత్మకు గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని ఇతరులను భయపెట్టవద్దని అన్నారు. అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగం ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం






**. హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 13:**

నేడు నిర్వహించే రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు ఉన్నతాధికారులు సర్వం సిద్ధం చేశారు. శనివారం హాలియా మున్సిపాలిటీలోని శ్రీ లక్ష్మీ నరసింహా గార్డెన్స్ లో అనుముల మండలానికి సంబంధించిన గ్రామపంచాయతీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ అనుముల మండలంలో 24 గ్రామ పంచాయతీల లో మొత్తం 23,794 మంది ఓటర్లు ఉండగా అందులో స్త్రీలు 12,207 మంది పురుషులు 11,586 మంది ఉన్నట్లు తెలిపారు. మండలంలో 24 గ్రామపంచాయతీలో నాలుగు గ్రామపంచాయతీలు కాశి వారి గూడెం, నాయుడుపాలెం, పంగవానికుంట తండా, శ్రీనాథపురం గ్రామాలు ఏకగ్రీవం కాగా పేరూరు గ్రామంలో గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరించడంతో 19 గ్రామ పంచాయతీలకు గాను 62 మంది సర్పంచ్, 136 వార్డులకు గాను 283 మంది వార్డు అభ్యర్థులు బరిలో ఉన్నారు. అనుముల మండల వ్యాప్తంగా 202 పోలింగ్ బూతులను ఏర్పాటు చేసినట్లు ఐదు మంది జోనల్ అధికారులు, ఐదు మంది రూట్ అధికారులు, పి ఓ లు 180 మంది, ఓపీలు 200 మందిని నియమించినట్లు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బిఎన్ సీడ్స్ యజమాని బొమ్మిడి నర్సిరెడ్డి మృతి,

**చౌటుప్పల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



చౌటుప్పల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానిక బిఎన్ సీడ్స్ యజమాని, పీపల్ పాడ్ గ్రామానికి చెందిన బొమ్మిడి నర్సి రెడ్డి (72) తీవ్రంగా గాయపడి అక్కడికి అక్కడే మరణించాడు. నర్సి రెడ్డి స్కూటీ పై మండల తహసిల్దార్ కార్యాలయం వైపు నుండి పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ముందుకు వచ్చాక బస్ స్టేషన్ లోకి వెళ్లేందుకు రోడ్డు క్రాస్ చేస్తుండగా వెనకనుండి వేగంగా వచ్చిన కంటైనర్ లారీ ఢీ కొట్టి స్కూటీ పైకి లారీ టైర్ ఎక్కడంతో కాళ్లు విరిగి బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మరణించాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అతని కుమారుడు రామ్మోహన్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై యాదగిరి తెలిపారు.

## ఉద్యోగం వదిలాడు-సర్పంచ్‌గా గెలిచాడు

**నాడు పదవికి, నేడు ఉద్యోగానికి రాజీనామా**

**గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పంచాయతి పోరులో నిలిచిన యువకుడిని సర్పంచ్ పదవి వరించింది. ఒకప్పుడు ఏ గ్రామంలోనైతే ఎంపిటిసి సభ్యుడిగా పని చేసాడో మళ్లీ అదే గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేసాడు ఆ యువకుడు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని తీగలవేణి గ్రామానికి చెందిన దారావత్ రవి పంచాయత్‌రాజ్ శాఖలో తాను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి పంచాయతి ఎన్నికల బరిలో నిలిచాడు. అధికార కాంగ్రెస్‌పార్టీ మద్దతుతో ఎన్నికల్లో తలపడిన రాజు తన సమీప ప్రత్యర్థిపై 73 ఓట్ల మెజారిటితో విజయం సాధించాడు. గతంలో 2014లో జరిగిన స్థానిక ఎన్నికల్లో తీగలవేణి ఎంపిటిసి స్థానానికి పోటీ చేసి విజయం సాధించిన రాజు ప్రజాప్రతినిధిగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న సమయంలోనే ప్రభుత్వ ఉద్యోగం రావడంతో తన పదవికి రాజీనామా చేసి ఉద్యోగంలో చేరాడు. తెలంగాణ ప్రత్యేకరాష్ట్ర ఉద్యమ సమయంలో అతని సోదరుడు శ్రీనివాస్ ఆత్మబలిదానానికి పాల్పడగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు తీసుకున్న నిర్ణయంలో భాగంగా రాజుకు ప్రభుత్వ ఉద్యోగం లభించింది. ఇంతకాలంగా ఆ ఉద్యోగంలో కొనసాగుతున్న రాజు పంచాయతి ఎన్నికలపై దృష్టి సారించి ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రామ సర్పంచ్ బరిలో నిలిచాడు. గెలుపు సాధించాడు. ఆనాడు ఎంపిటిసి పదవికి రాజీనామా చేసి ఉద్యోగంలో చేరిన రాజు ఈరోజు మళ్లీ ఉద్యోగానికి రాజీనామా చేసి సర్పంచ్ పదవిని దక్కించుకోవడం ప్రత్యేకతను సంతరించుకుంది. అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేయడమే తన లక్ష్యమంటున్నాడు

# నేడే రెండో విడత పోలింగ్

**జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్**

**మధ్యాహ్నం రెండు గంటల నుండి సర్పంచ్, వార్డు స్థానాలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం**

**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ బ్యూరో: డిసెంబర్ 13..**

రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత హనుమకొండ జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం రోజున జరగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్ పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఐనవోలు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, వేలేరు, పరకాల మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామగ్రితో ఆయా మండలాల్లోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పోలింగ్ కేంద్రాలలో ఆదివారం జరగనున్న పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో రెండో విడతలో ఎన్నికలు జరుగుతున్న ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## రెండో విడత ఎన్నికలకు సంబంధించిన వివరాలు

హనుమకొండ జిల్లాలో రెండో విడతలో ఈనెల 14న( ఆదివారం రోజున) ఐదు మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో మొత్తం ఓటర్లు 1,28,315 ఉన్నారు. ఇందులో పురుషులు 62692, మహిళలు 65621, ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఐదు మండలాల్లో మొత్తం గ్రా పంచాయతీలు 73, వార్డులు 694 ఉన్నాయి. రెండో విడతలో వార్డులు, సర్పంచ్ స్థానాలు కలిపి ఏకగ్రీవ గ్రామపంచాయతీలు 5 ఉన్నాయి. ఒక గ్రామపంచాయతీకి సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీలు 67 ఉండగా ఇందులో పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు 248 కాగా పోటీలో ఉన్న వార్డు సభ్యుల అభ్యర్థులు 1442 మంది ఉన్నారు. మొత్తం వార్డులు 694 ఉండగా ఇందులో ఏకగ్రీవమైన వార్డులు 120 ఉన్నాయి. పోలింగ్ జరిగే వార్డు స్థానాలు 574 ఉన్నాయి. ఐదు మండలాల్లో మొత్తం పోలింగ్ కేంద్రాలు 658, ప్రిసైడింగ్ అధికారులు 658,ఓపివోలు 961(మొత్తం పిఓ, ఓపిఓలు 1619), 23మంది మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు.




## లింగంపల్లి కి నేడు కేటీఆర్ రాక

**.నూతనకల్.. డిసెంబర్ 13 ప్రభాతవార్త..**



ఇటీవల కాంగ్రెస్ కార్యకర్తల చేతిలో హత్యకు గురైన మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఉప్పుల మల్లయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించడానికి నేడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ లు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. కావున బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా వారు కోరారు.

## నాడు ఎంపీటీసీగా ఓడి.. నేడు సర్పంచ్ గా గెలిచి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త**


మిర్యాల వెంకటేశం
నేరడ, కాంగ్రెస్

:చిట్యాల మండలంలోని నేరడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ మద్దతునిచ్చిన మిర్యాల వెంకటేశం విజయం సాధించారు. కాగా ఆయన ప్రత్యర్థిగా పోటీ చేసిన బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారుడు తిరుగుడు సన్యాసిరావు ఉన్నారు. 2014లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో ఇరువురు ప్రత్యర్థులుగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఎంపీటీసీగా తిరుగుడు సన్యాసిరావు ఎన్నికకాగా మిర్యాల వెంకటేశం ఓటమి చెందారు. ఇప్పుడు తిరుగుడు సన్యాసిరావు పై సర్పంచిగా మిరియాల వెంకటేశం విజయం సాధించగా సన్యాసిరావు ఓటమిపాలయ్యాడు.

## సమాజంలో మహిళలపై, పిల్లలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**డిసెంబర్ 13, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్**

:సమాజంలో మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న హింస, మరియు అక్రమ రవాణా నివారణ కోసం మై ఛాయిస్ ఫౌండేషన్ పనిచేస్తోంది అని ఫౌండేషన్ హెడ్ ఆఫ్ ఇంటర్వెన్షన్స్ అధినేత్రి పి. చోరగుండి అన్నారు స్థానిక హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆమె మాట్లాడుతూ ఈ సంస్థ తన కార్యక్రమాలను ఆపరేషన్ పీస్ మేకర్ మరియు ఆపరేషన్ రెడ్ అలర్ట్ ద్వారా అమలు చేస్తోంది అని అన్నారు. ఆపరేషన్ పీస్ మేకర్ గృహ హింసను నివారించడంపై దృష్టి పెట్టి, సురక్షి తమైన కుటుంబ వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. అవగాహన, కౌన్సెలింగ్ సహాయం మరియు న్యాయ-సామాజిక సేవలకు అనుసంధానం అందిస్తుంది. గృహ హింసకు జాతీయ హెల్ప్‌లైన్ 9333404141 అందుబాటులో ఉంది అని అన్నారు. ఆపరేషన్ రెడ్ అలర్ట్ పిల్లల అక్రమ రవాణా నివారణ కోసం సమాజంలో అవగాహన కల్పిస్తుంది. సేఫ్ విలేజ్ కార్యక్రమాల ద్వారా కుటుంబాలు మరియు యువతను అప్రమత్తం చేస్తుంది అని అన్నారు. ట్రాఫికింగ్‌కు సంబంధించిన సహాయానికి టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 1800419 8588 అందుబాటులో ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మై ఛాయిస్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ జన్ను క్రాంతి, సీనియర్ కౌన్సిలర్ యం. రత్న శ్రీ, సెంటర్ కో ఆర్డినేటర్ జి రీనా, అసిస్టెంట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి. మోనిక, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి. భావన, మై ఛాయిస్ ఫీల్డ్ ట్రైనర్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలకు నిలువుటద్దంగా వివేకానంద పాఠశాల

**-గత మూడు దశాబ్దాల సేవకు ప్రత్యేక గుర్తింపు..**

**-ట్రస్మా ఆధ్వర్యంలో అవార్డు స్వీకరించిన కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు**



**కాటారం, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

ఇటీవల హైదరాబాద్‌లో హైటెక్స్ లో జరిగిన 11, 12, 13 2025-26 సాంకేతిక విద్యకు సంబంధించిన(ఎలక్ట్రానిక్-టెక్నాలజీ) రంగంలో విద్యారులను తీర్చిదిద్దడంలో యువ విద్యార్థులను ప్రేరేపిస్తూ ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నందున 'బ్రెయిన్ ఫీడ్' వారి ఆధ్యర్యంలో కాటారంలోని వివేకానంద ఉన్నత పాఠశాల ఇ/ఎం కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర (ప్రైవేటు పాఠశాలల (ట్రస్మా) అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, స్టేట్ ప్రసిడెంట్ శివరాత్రి యాదగిరి, జనరల్ సెక్రటరీ వడిపెల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా "స్కూల్ ఎక్సలెంట్ అవార్డు (ప్రధానోత్సవం) జరిగింది. వివేకానంద పాఠశాల 1993లో ప్రారంభమై గత మూడు దశాబ్దాలకు పైగా మారుమూల ప్రాంత విద్యార్థులను ప్రోత్సహిస్తు జాల నిర్మాణంలో గొప్ప ఆలోచనలతో ప్రేరణ, స్ఫూర్తిని అందజ్ఞానసముపార్టీనే ధ్యేయంగా అంకిత భావంలో విద్యార్థుల భవిష్యత్తుకు విలువలతో కూడిన వర్గ, ఆదర్శవంతమైన విధానానికి, నైపుణ్యాలకు, అభ్యసన సామర్థ్యాలను, నిబద్ధతో కూడిన, ఉన్నత ప్రమాణాలకు గీటురాలుగా విద్యార్థులు మంచిగా ఎదిగేలా అహర్నిషలు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల తోడ్పాటుతో భారతదేశంలోనే పేరెన్నిక గన్న విద్యా సంస్థలతో 'వివేకానంద పాఠశాల' గారెపల్లి కరస్పాండెట్ వలుస వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యయురాలు వలుస వందనల కృషికి అభినందనలు తెలియజేశారు. ఎక్సలెంట్ అవార్డుకు అందజేస్తున్నట్లు 'బ్రెయిన్ ఫీడ్ ఛీఫ్ ఎడిటర్' కెవి బ్రహ్మంను ప్రకటించినట్లు పేర్కొన్నారు. అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇది మా కృషికి లభించిన గౌవరంగా భావిస్తున్నామని ఎక్సలెంట్ అవార్డు వల్ల మాపై మరింత బాధ్యత పెరిగిందని, అవార్డు రావడానికి కృషి చేసిన ప్రత ఒక్కరికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

# ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**చిట్యాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ హెచ్చరించారు. చిట్యాల మండలంలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఆదివారం జరుగుతాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ శనివారం మండలంలో పర్యటించారు. సమస్యాత్మక గ్రామాలైన చింతకుంట రామయ్యపల్లి, నైన్ పాక, జూకల్, చిట్యాల గ్రామాలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ మాట్లాడుతూ రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నిక లు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు, ఓటర్లు సహకరించాలని అన్నారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలని, ఎందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామస్తులంతా ఎన్నికలను పండగ వాతావరణం లో జరుపుకోవాలని తెలిపారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ఇలాంటి సంబరాలు జరుపరాదని పేర్కొన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు అభ్యర్థులు, రాజకీయ నాయకులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున క్షణికా విషయానికి లోనై గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా కేసులు నమోదైతే జీవితకాలం భరించాల్సి న పరిస్థితులు గోచరిస్తాయని హితవు పలికారు. అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయరాదని అన్నారు. ఎస్పీ వెంట సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్‌లు ఉన్నారు.



## విధి నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

**చిట్యాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

చిట్యాల మండల గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇందుకోసం పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల ఇంచార్జి డి.ఎస్.పి నారాయణ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా డి.ఎస్.పి నారాయణ నాయక్ హాజరై మాట్లాడారు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయను ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ చిట్యాల మండలం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి 200 మంది పోలీస్ సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో సిబ్బంది పాటించవలసిన నియమ నిబంధనలను వివరించారు. ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కును ఓటర్లు నిర్భయంగా వినియోగించుకునేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సీఐ మల్లేష్ చూడాలని అన్నారు. ఎస్సైలు శ్రావణ్ కుమార్, రమేష్, అశోక్ ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## పుల్ల ప్రతాప్‌కు అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు



**చిట్యాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

చిట్యాల మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ వాది, కళాకారుడు పుల్ల ప్రతాప్ అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డును శనివారం అందుకున్నారు. రాష్ట్ర రాజధాని ఢిల్లీలోని పంచశీల ఆశ్రమంలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు ఎస్పీ సుమనాక్షర్, భారతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ మను, చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ప్రతాప్ అంబేద్కర్ యువజన సంఘం లో సుదీర్ఘ కాలం పాటు పనిచేస్తూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తూ, కళాకారుడిగా అనేక సేవలు అందజేసినట్లు చెప్పారు. ఆయన సేవలను గుర్తించి అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డును అందించడం జరిగిందని ముఖ్య అతిథులు తెలిపారు.

## వార్డు ఎన్నిక.. మరణించిన విజయం వరించెను!

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. చిట్యాల మండలంలోని ఏపూరు గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో జరిగిన ఓవార్డు సభ్యురాలు మరణించినప్పటికీ విజయం సాధించింది. ఆగ్రామ పంచాయతీ 3వార్డు సభ్యురాలుగా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన మందుల లక్ష్మమ్మ (42) నామినేషన్ వేసింది. ఆమెపై పోటీగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఆమె కూతురు బండ అశ్విని నామినేషన్ కూడా వేశారు. కొన్ని కారణాల వల్ల తల్లి నామినేషన్ ఉపసంహారించుకోకపోవటంతో ఆమె కూతురు అశ్విని తన నామినేషన్ ఉపసంహారించుకుంది. దీంతో లక్షమ్మ మనస్తాపంతో ఈ నెల 3వ తేదిన ఇంట్లో ఉరివేసుకోని బలవన్మరణానికి పాల్పడి మృతి చెందింది. అనంతరం 11వ తేదిన వార్డుకు ఎన్నికలు జరిగాయి. ఇందులో మొత్తం 198 ఓట్లుండగా మృతి చెందిన లక్ష్మమ్మకు 112 ఓట్లు రాగా మరో ప్రత్యర్థి బండ అర్చనకు 78 ఓట్లు వచ్చాయి. దీంతో మృతి చెందిన లక్ష్మమ్మను 34 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కానీ గెలిచిన అభ్యర్థి భౌతికంగా లేకపోవడంతో ఎన్నిక ప్రక్రియ ఏం జరుగుతుందో అని గ్రామస్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. మళ్లీ ఎన్నిక నిర్వహిస్తారా? లేక ఆమె ప్రత్యర్థికి పదవిని ఇస్తారా? అని చర్చించుకుంటున్నారు.

# మునుగోడు వార్త

## బంగారిగడ్డ గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**చండూరు రూరల్,13 డిసెంబర్, ప్రభాత వార్త:**

చండూరు మండలంలో గల బంగారిగడ్డ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన బోయపల్లి సునీత శీను తో పాటు వార్డు మెంబర్లను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోయపల్లి చెన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి దేవస్థాన కమిటీ డైరెక్టర్ బోయపల్లి రాములు గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి నరసింహ గౌడ్, సుంకరి చెన్నయ్య గౌడ్, కొన్ రెడ్డి నరసింహ, పల్లె శీను గౌడ్ , నలపరాజు రామస్వామి, మోగుదాల గిరి, ఆడ పోజు కుమారస్వామి , రామస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 13, ప్రభుతావార్త:**

తెలంగాణ ప్రజల ఇలవేల్పుగా, భక్తుల కొంగు బంగారంగా పూజలందుకుంటున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో ఈ నెల 16 నుంచి వచ్చే నెల జనవరి 14 వరకు ధనుర్మాస ఉత్సవాలు అతి వైభవంగా నిర్వహించనున్నారు. ప్రతి రోజు ఉదయం 4:30 గంటల నుండి 5 గంటల వరకు స్వామివారి ఆలయ ముఖ మండపంలో ఉత్తర భాగాన గల హాలులో అమ్మవారిని వేంచేపు చేస్తారు. తిరుప్పావై కార్యక్రమం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా 14వ తేదీ రాత్రి 7 గంటలకు గోదా కళ్యాణం.అలాగే 15వ తేదీ ఉదయం 11:30 గంటలకు ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహిస్తారు. నిత్య కైంకర్యాల సమయాలు ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా నిర్వహించే నిత్య కైంకర్యాల సమయాలు ఇలా ఉన్నాయి. ఉదయం 3:30 గంటలకు సుప్రభాతం, ఉదయం 4 నుండి 4.30 గంటల వరకు తిరువారాధన, ఉదయం 4:30 గంటల నుండి 5 గంటల వరకు తిరుప్పావై సేవా కాలం, ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు నివేదన, చాత్మర నిర్వహిస్తారు. ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు నిజా భిషేకం, ఉదయం 7:00 నుంచి 7:45 నిమిషాల వరకు సహస్రనామార్చన, ఉదయం 7:45 గంటలనుంచి దర్శనాలు ప్రారంభిస్తారు. అలాగే నిత్య కైంకర్యాలు యధావిధిగా నిర్వహిస్తారు. ఈ విషయాన్ని దేవస్థానం అధికారులు తెలిపారు.

## నరసమ్మ మృతి పట్ల సంతాపం ఆర్థిక సహాయం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 13**



నార్కెట్ పల్లి పట్టణానికి చెందిన చోల్లేటి ప్రసాద్ తల్లి నరసమ్మ అకాల మరణం చెందినారు. ఆమె మృతదేహానికి పూలమాల వేసి వారి కుటుంబసభ్యులను పరామర్శించి 5000/ రూపాయలు ఆర్థిక సహాయం అందిచినారు నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ మరియు మేడబోయిన శ్రీనివాస్ , కల్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పును శిరసా వహిస్తాము



**బుచ్చాల నాగమ్మ వెంకన్న గౌడ్**

**కట్టంగూర్ డిసెంబర్ 13 ప్రభాతవార్త,** ప్రజా తీర్పును శిరసా వహిస్తామని కట్టంగూరు గ్రామ సర్పంచిగా పోటీ చేసి ఓటమి పాలైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుచ్చాల నాగమ్మవెంకన్నగౌడ్ అన్నారు. ఈ మేరకు శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, ప్రజలు ఏ బాధ్యత ఇచ్చినా కూడా ఆ బాధ్యతను తాము తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. తాము ఓటమితో కుంగిపోకుండా మరింత సేవ చేసి ప్రజలకు చేరువవుతామని అన్నారు. ప్రజా సేవ తమ ధ్యేయమని, తాము ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. దాదాపు మాపై నమ్మకంతో తమ అమూల్యమైన ఓట్లు వేసిన కట్టంగూర్ మండల కేంద్రంతోపాటు, గాంధీనగర్, ఇందిరమ్మ కాలనీ, పద్మశాలికాలనీ, అంబేద్కర్ నగర్, రామ్ నగర్, అంబటివాగు, మిరసాహెబ్ గూడెం ప్రజలకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇన్ని రోజులపాటు తమ వెంట ఉండి తమ కోసం శ్రమించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని ఎప్పుడు వమ్ము చేయకుండా వారికి అండగా ఉంటామని తెలిపారు.

# చిట్యాల మండలంలో గెలిచిన కొత్త సర్పంచులు వీరే..

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**

తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా చిట్యాల మండలంలోని 18 సర్పంచి స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో విజేతలుగా నిలిచిన వారి వివరాలు ఇలా.. పెద్దకాపర్తిలో కాటం వెంకటేశం (కాంగ్రెస్), చిన్నకాపర్తిలో ఆవుల సుందర్ యాదవ్ (కాంగ్రెస్), వనిపాకలలో కొన్ రెడ్డి మహిపాల్ రెడ్డి (కాంగ్రెస్), బొంగోనిచెర్వులో కట్ట ఆశయ్య (కాంగ్రెస్), వట్టిమర్తిలో మేడి శ్రీలత (కాంగ్రెస్), నేరడలో మిరియాల వెంకటేశం (కాంగ్రెస్), సుంకెనపల్లిలో ఆవుల సునీత (కాంగ్రెస్), ఎలికట్టెలో సాగర్ల యాదమ్మ (కాంగ్రెస్), పిట్టంపల్లిలో అందె అండాలు (కాంగ్రెస్), ఉరుమడ్లలో సాగర్ల భానుశ్రీ (కాంగ్రెస్), తాళ్లవెల్లంలలో జోగు సురేష్ (కాంగ్రెస్), ఆరెగూడెంలో నాగంపల్లి శ్యాంసుందర్ (కాంగ్రెస్ రెబల్) అభ్యర్థులు విజయం సాధించారు. గుండ్రాంపల్లిలో బత్తుల లక్ష్మీప్రసన్న (బీఆర్ఎస్), ఏపూరులో పాలెం మహేష్ (బీఆర్ఎస్), వెంబావిలో గుణగంటి అలివేలు (బీఆర్ఎస్), పేరేపల్లిలో రూపని సోనియా (బీఆర్ఎస్), బోయగుబ్బలో రేగులగడ్డ స్వామి (బీఆర్ఎస్), వెలిమినేడులో బొంతల చంద్రారెడ్డి (సీపీఎం) సర్పంచ్ అభ్యర్థులుగా ఘన విజయాన్ని సాధించారు. మండలంలో మొత్తం 18 సర్పంచ్ స్థానాలలో కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 5, సీపీఎం 1, కాంగ్రెస్ రెబల్ 1 స్థానాల్లో గెలుపొందారు.




# అయ్యప్ప దీవెనలతో నిజాయితీగా ప్రజాసేవ చేయండి



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 13**

అయ్యప్ప మాల ధరుల మండల పూజా కార్యక్రమాలలో భాగంగా స్వామివారి సేవ చేసుకుని అయ్యప్ప మాల ధరలకు అన్నదానం చేసి స్వామి అనుగ్రహం పొంది నార్కెట్పల్లి సర్పంచ్ గా భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన జరిపోతుల భరత్ కుమార్ ను నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి శనివారం ఆలయంలో ఘనంగా సన్మానించి స్వామి వారి శేష వస్త్రాలను, తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన ఆశీస్సులు అందజేస్తూ స్వామివారి కృపతో గ్రామ అభివృద్ధికి తోడ్పడి ప్రజాసేవను నిస్వార్థ భావంతో చేయాలని కోరారు. ఆ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఆయనకు ఉంటాయని ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, మాల ధరలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేయండి, నేనూ సహకరిస్తా...



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 13**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామం పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇల్లందుల లింగస్వామి సర్పంచిగా, మాజీ ఉపసర్పంచ్ సీనియర్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి తల్లి వడ్డే అండమ్మ ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయన సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రసిద్ధ దేవాలయానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు అనుసంధానంగా ఉన్నటువంటి ఎల్లారెడ్డి గూడ గ్రామంలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తే గ్రామం మరింతగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందని, మీరు అందుకు కావాల్సిన ప్రణాళికలు కార్యా చరణలో పెట్టండి, నేనూ మీకు సహకరిస్తా అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.




# అయ్యప్ప స్వాములకు అన్నదానం

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 13**



నకిరేకల్ మండలం ఆర్లగడ్డ గూడెంలో శనివారం నాడు అయ్యప్ప మాలధారణ వేసుకున్న అయ్యప్ప స్వాములు భవాని స్వాములకు కర్నాటి సక్కుబాయి మాత స్వామి కుమారుడు శివశంకర్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం మా కుటుంబ సభ్యులకు అదృష్టం కలియుగ దైవం శ్రీహరి పుత్ర అయ్యప్ప స్వామి నీ నమ్ముకుంటే కోరిన కోరికలు నెరవేరుస్తాడు నిత్యం ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి నామస్మరణం చేయాలి ఈ పూజా కార్యక్రమం గురు స్వామి రావిరాల దయాకర్ స్వామి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురుస్వామి శేషరాజుపల్లి వీరస్వామి. వరికుప్పల .వెంకన్న స్వామి. గోగుల సైదులు .ఆలకుంట్ల శ్రీను. ఎరుకల సైదులు గౌడ్ స్వామి .సిరికొండ యాదగిరి స్వామి. సిరికొండ రామస్వామి. సిరికొండ లక్ష్మణస్వామి. వరికుప్పల యాదగిరి స్వామి. దొంత నవీన్ స్వామి. దంత రాకేష్ స్వామి .వరికుప్పల బాలకృష్ణ స్వామి. శివరాత్రి సైదులు స్వామి .గోగుల ఎల్లయ్య స్వామి. రాకేస్వామి. వరికుప్పల ప్రవీణ్ స్వామి. భక్తులు .గ్రామ ప్రజలు తదితరులు. పాల్గొన్నారు

# 85ఏళ్ల వయసు... నాలుగో పర్యాయం సర్పంచ్

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**




చిట్యాల మండలంలోని వెలిమినేడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా సీపీఎం పార్టీ బలపర్చిన బొంతల చంద్రారెడ్డి తన సమీప ప్రత్యర్థి అంతటి నర్సింహా గౌడ్ పై 307 ఓట్లతో విజయం సాధించారు. ఆయన 85 ఏళ్ళ వయస్సులో విజయాన్ని సాధించారు. ఆయన ఇదే గ్రామ పంచాయతీకి మూడు పర్యాయాలు పద్నాలుగేళ్ల పాటు సర్పంచ్ గా పనిచేశారు. మళ్ళీ ఆయన ప్రస్తుతం నాలుగోసారి గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్నికయ్యారు.

# భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వాముల ఇరుముడి

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 13** నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలోని శివాలయ దేవాలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు 45 రోజులు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మాలధారణ ధరించి అయ్యప్ప భక్తులు శబరిమల బయలు దేరి వెళ్తున్న సందర్భంగా ఇరుముడి మహోత్సవాన్ని గురుస్వామి గోపిశెట్టి గిరి స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో ఘనంగా ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు గోపిశెట్టి గిరి గురు స్వామి ఆశీస్సులతో యువ కిరణ్ స్వామి సంతోష్ స్వామి రాజు స్వామి ఉప్పలయ్య స్వామి రమేష్ స్వామి శంకర్ స్వామి బాలకృష్ణ స్వామి సంజయ్ స్వామి రామస్వామి స్వామి స్వాములు శబరి కి బయలుదేరారు



# రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ లను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త డిసెంబర్ 13** శనివారం సాయంత్రం ఆమె ఆదివారం నిర్వహించనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ల పై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను నిర్వ హించాలని, ప్రతి 200 ఓట్లకు ఒక కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు చేయాలని, ఇందుకు గాను తక్షణమే కౌంటింగ్ కోసం ఒక పెద్ద రూమును ఎంపిక చేయాలని ,ఇందుకు సంబంధించిన లే అవుట్ ను తక్షణమే తయారు చేసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని,అవసరమైతే సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎక్కడైనా రీ కౌంటింగ్ సమస్య వస్తే కౌంటింగ్ పూర్త యిన 15 నిమిషాలలో రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాల్సి ఉంటుందని , రీకౌంటింగ్ నిర్వహించాల, వద్ద అన్నది పూర్తిగా స్టేజ్2 ఆర్ఓపై ఆధారపడి ఉంటుం దని, రీ కౌంటింగ్ కు వచ్చిన పిర్యాదుకు స్టేజ్ 2 ఆర్ ఓ రీ కౌంటింగ్ కు సమ్మతిస్తున్నది లేదా తిరస్కరిస్తున్న విషయాన్ని రాత పూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటించాలని, ఫలితాలు ప్రకటనలో జాప్యం చేయవద్దన్నారు. కౌంటింగ్ సమయంలో టేబుల్ కు టేబుల్ కు మధ్య అట్ట పెట్టే అడ్డుగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పోలైన బ్యాలెట్ పత్రాల పూర్తి బాధ్యత స్టేజ్ టు ఆర్ ఓదేనని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సీల్ చేసి బుట్టలో కట్టి ఉంచాలన్నారు. పోలైన ఓట్లు, వినియోగించని బ్యాలెట్లు అన్నింటిని ఎస్కార్ట్ తో ఎం పి డి ఓ లు ఎస్ టి ఓ లో జమ చేయాలన్నారు. అలాగే రిసెప్షన్ సెంటర్లో. మెటీరియల్ ట్యాలీ అయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంపీడీవోలపై ఉందని అన్నారు. పోలింగ్ ను సైతం సవ్యంగా నిర్వహించేలా చూడాలని, పోలింగ్ కేంద్రాలలో పురుష ఓటర్లకు, మహిళ ఓటర్లకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రంలో ఓట్లు వేసేటప్పుడు ముగ్గురు మాత్రమే లోపల ఉండేలా చూసుకోవాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీల వద్ద కాకుండా హాల్ మధ్యలో ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిపిఓ వెంకయ్య, స్టేజ్ 2 ఆర్వోలు ,ఎంపీడీవోలు, తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

## కంకణాల వెంకట్ రెడ్డి

**చింతపల్లి డిశంబర్ 13ప్రభాత వార్త :** బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. స్థానిక ఎన్నికల పురస్కరించుకొని మండల పరిధిలోని గోడుకొండ్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ ఆదేశాల మేరకు బిఆర్ ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి మాల్లోజు జగన్ చారీ గెలుపు కోసం శనివారం ఆయన ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు..ఈ సందర్భంగ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఎక్కడ అమలు కాలేదన్నారు. గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిపోయిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలలో శ్మశాన వాటికలు,రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసిందని



గుర్తు చేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి చెత్త తరలించడానికి ట్రాక్టర్లను సమకూర్చిందన్నారు. అంతర్గత రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుందని చెప్పారు.గ్రామాల్లో వైకుంఠ ధామాలు, హరిత హారం, నర్సరీల ఏర్పాటు సురక్షితమైన తాగునీటి సరఫర తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పథం లో నిలిపిన ఘనత బీ ఆర్ ఎస్ పార్టీకి దక్కిందన్నారు. గ్రామాల్లో అనునిత్యం అందుబాటు లో ఉండే బీ ఆర్ ఎస్ అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఫ్రెండ్లీ మ్యాచ్ పోస్టర్ ఆవిష్కరణ

**నల్గొండ టౌన్ డిసెంబర్ 13, ప్రభాతవార్త:**



నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్పీఎల్6 క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా క్రీడాకారులను ఉత్సాహ పరిచేందుకు ఈనెల 17న మధ్యాహ్నం 3 గంటలకు నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి జట్లు(జిఎంఆర్11బిఎస్ఆర్11) మధ్య జరిగే ఫ్రెండ్లీ మ్యాచ్ కు సంబంధించి నల్లగొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ గారు ఈరోజు ఎన్జీ కళాశాలలో పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మందడి శ్రీనివాసరెడ్డి, జూలకంటి శ్రీనివాస్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బొజ్జ శంకర్, బుర్రి యాదయ్య, సమద్, ముషంపల్లి ఉపసర్పంచ్ బీరం కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, గుమ్మల నాగిరెడ్డి, చింతపల్లి గోపాల్, పాదం అనిల్,యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి కార్తీక్, గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, దాసరి విజయ్, రంజిత్,పెరిక అంజయ్య, ఆర్గనైజర్స్ బోనగిరి ప్రభాకర్, పాలకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ ని కలిసిన నాయకులు

**కట్టంగూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త,**

ఈనెల 11వ తేదీ జరిగిన కట్టంగూర్ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన ముక్కాముల శ్యామల శేఖర్ శనివారం శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ ను మండల నాయకులతో పాటు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన సర్పంచ్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. నేతి విద్యాసాగర్ ను కలిసిన వారిలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, హైకోర్టు న్యాయవాది డాక్టర్ శేరి చత్రపతి, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, ప్రముఖ వ్యాపారవేత్త నర్సింగ్ దుర్గయ్య, మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు బొడ్డుపెల్లి సైదులు, బిఆర్ఎస్ నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీను, చౌగోని జనార్దన్ గౌడ్, పోగుల నర్సింహగౌడ్, అంతటి గణేష్ పాల్గొన్నారు.






# గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

## ఉజ్జిని కిషన్ రావు



**చింతపల్లి డిశంబర్ 13ప్రభాత వార్త :** ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తాను ఎల్లవేళ అందరికీ అండగా ఉండి గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఉజ్జిని కిషన్ రావు పేర్కొన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని తిర్మలాపూరం గ్రామంలో ఇంటింటా ముమ్మర ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. నిరంతరం మీ వెంటే ఉండేవాడిని మీలో నన్ను ఒకడిగా గుర్తించి గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి చింతపల్లి మండలం లోని ఉత్తమ గ్రామ పంచాయతీగా ప్రజల ముందు ఉంచుదాం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుండి ఇప్పటి వరకు గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కారం చేసే దిశగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఒకసారి సర్పంచిగా అవకాశం ఇస్తే తీర్మలాపురం గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. తమకు ఓటర్ల మద్దతు మెండుగా ఉందని భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపిన రేగట్టే

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 13**



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడతలు నిర్వహించిన ఎన్నికల్లో నార్కెట్పల్లి మండలంలో కొండపాకగూడెం లో విజయం సాధించిన సర్పంచ్ దాసరి వెంకన్న,ఉప్ప సర్పంచ్ మేక వెంకట్ రెడ్డి లను శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు నల్లగొండ గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెలిమినేడులో టాస్ తో వరించిన విజయం



**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** అదృష్టమంటే ఈయనదే. చిట్యాల మండలంలో తొలివిడత పంచాయతీ ఎన్నికల్లో పదమూడో వార్డుమెంబర్ అభ్యర్థిని డ్రా ద్వారా ఎంపిక చేశారు. ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, నేర్లకంటి నరసింహారెడ్డి బరిలో నిలిచారు. పోలైన ఓట్లతో పాటు రెండు పోస్టల్ బ్యాలెట్ లు కలిపి ఇద్దరికి సమానంగా 148 ఓట్లు రావడంతో రెండు సార్లు లెక్కించారు. చివరకు ఎన్నికల అధికారులు వారి పేర్ల మీద ఐదేసి చీటీలు రాసి బాక్సులో వేశారు. ఎవరి పేరు వస్తుందోనని అందరూ కొద్దిసేపు ఉత్కంఠగా ఎదురుచూశారు. ఒక చీటీ తీయడంతో భారాస మద్దతుదారుడు ఏనుగు శ్రీకాంత్ రెడ్డి పేరు వచ్చింది. దీంతో ఆయనే గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. లక్కీ వార్డు మెంబర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అని గ్రామస్థులు చర్చించుకున్నారు.

# తొలి విడత ఎన్నికలపై పార్టీ వ్యక్తిత్వం ,డబ్బు ప్రభావం

మెజార్టీ సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ దక్కినా వెలితే
సర్పంచ్ ఒక పార్టీ ,ఉపసర్పంచ్ మరో పార్టీ
విన్నూత తీర్పునిచ్చిన ఓటర్లు
తలలు పట్టుకుంటున్న అభ్యర్థులు
అంతర్మథనంలోఓటమి అభ్యర్థులు..అధికార పార్టీకి ధీటుగా కొన్ని మండలాల్లో బిఆర్ఎస్ స్థానాలు కైవాసం
కొంపముంచుతున్న క్రాస్ ఓటింగ్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలు జిల్లా రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చకు దారి తీశాయి. పార్టీలు బలపర్చిన అభ్యర్థులకే పరిమితమవుతుందన్న అంచనాలను తలకిందులు చేస్తూ, ఈ ఎన్నికల్లో వ్యక్తిగత ఇమేజ్, స్థానిక ప్రభావం, డబ్బు ప్రభావమే కీలకంగా మారాయి. ఓటర్లు ఇచ్చిన తీర్పు సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా ఉండటంతో అభ్యర్థులు, పార్టీ నేతలు తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది.

### సర్పంచ్ ఒక పార్టీ.. ఉపసర్పంచ్ మరో పార్టీ.

...ఈ ఎన్నికల ప్రత్యేకత ఏమిటంటే, అనేక గ్రామాల్లో సర్పంచ్ ఒక పార్టీకి, ఉపసర్పంచ్ మరో పార్టీకి దక్కడం. దీని వెనుక స్పష్టమైన ఓటర్ మైండ్‌సెట్ కనిపిస్తోంది. గ్రామ అభివృద్ధికి ఎవరు పనికొస్తారో వారికే ఓటన్న భావనతో ఓటర్లు వ్యూహాత్మకంగా ఓటింగ్ చేసినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇది పార్టీలకు హెచ్చరికగా మారింది.

### మెజార్టీ సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోకి..

.ఉమ్మడి జిల్లాలో తొలి విడత పోలింగ్ ఫలితాల్లో కాంగ్రెస్ 377 స్థానాలు,బీఆర్ఎస్ 186 స్థానాలు,బీజేపీ 9 స్థానాలు,సీపీఐ, సీపీఎం 11 స్థానాలుఇతరులు 30 స్థానాలు,కాంగ్రెస్ రెబల్స్ 17 స్థానాలుకైవసం చేసుకున్నాయి.సంఖ్యాపరంగా కాంగ్రెస్ ముందంజలో ఉన్నప్పటికీ, రెబల్స్ గెలుపు, క్రాస్ ఓటింగ్ ప్రభావం ఆ పార్టీకి అంతర్గతంగా ఇబ్బందికరంగా మారింది.

### క్రాస్ ఓటింగ్‌తో పార్టీల లెక్కలు తారుమారు

...ప్రత్యేకంగా కొన్ని మండలాల్లో క్రాస్ ఓటింగ్ పార్టీ అంచనాలను కొంపముంచింది. అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటు పడుతుందన్న భావన ఉన్న గ్రామాల్లో కూడా అనూహ్య ఫలితాలు వచ్చాయి. కొన్నిచోట్ల అధికార పార్టీ అభ్యర్థులు ఓడిపోగా, మరికొన్ని చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు కాంగ్రెస్‌కు ధీటుగా నిలిచి స్థానాలు కైవసం చేసుకున్నారు.

### డబ్బు ప్రభావం పెరిగిందా?..

గ్రామస్థాయిలో ఈసారి డబ్బు రాజకీయాల ప్రభావం ఎక్కువగా కనిపించిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రచారంలో ఖర్చు పెరగడం, ఓటర్లను ఆకర్షించేందుకు వివిధ మార్గాలు అనుసరించడంపై ఓటమి పాలైన అభ్యర్థులు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో, డబ్బు ఉన్నా ప్రజల్లో విశ్వాసం లేని అభ్యర్థులు ఓడిపోవడం గమనార్హం.

### ఓటమి అభ్యర్థుల్లో అంతర్మథనం..

ఓటమి పాలైన అభ్యర్థులు తమ ఓటమిపై అంతర్మథనంలో ఉన్నారు.పార్టీ పేరు ఉంటే సరిపోదు,గ్రామంలో నిరంతరం అందుబాటులో ఉండాలి,ప్రజల సమస్యలపై స్పందించాలన్న విషయాలు ఈ ఫలితాలతో మరోసారి రుజువయ్యాయి.

### భవిష్యత్ రాజకీయాలకు సంకేతాలు..

.ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే స్థానిక సంస్థల తదుపరి విడతలకు మాత్రమే కాకుండా, భవిష్యత్ శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలకు కూడా దిశానిర్దేశం చేసే అవకాశముంది. పార్టీలు ఇకపై అభ్యర్థుల ఎంపికలో మరింత జాగ్రత్త వహించక తప్పదన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.మొత్తంగా తొలి విడత పంచాయతీ ఎన్నికలు ఓటర్ల రాజకీయ పరిణతి, స్థానిక అవసరాలపై అవగాహనను చాటాయి. పార్టీ గుర్తులకన్నా వ్యక్తిగత పనితీరు, నమ్మకం, స్థానిక ప్రభావమే గెలుపుకు మార్గం అన్న స్పష్టమైన సంకేతాన్ని ఈ ఎన్నికలు ఇచ్చాయి.

## కట్టంగూర్ సర్పంచ్ గా గెలిచిన ముక్కాముల శ్యామల శేఖర్

**కట్టంగూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త,**
కట్టంగూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా ముక్కాముల శ్యామల శేఖర్ 689 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపిం చారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకు ని గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. తన గెలుపు కొరకు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాగా ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది. కట్టంగూర్ లోని 14 మంది వార్డు సభ్యులు గెలుపొందారు. వారిలో కాంగ్రెస్ పార్టీ ప్యానెల్ కు 7 వార్డులు రాగా రెబల్ ప్యానెల్ కు ఏడు వార్డులు వచ్చాయి. 1 వవార్డు సభ్యునిగా కళ్లెం నాగేశ్వరరావు, 2వ వార్డు సభ్యుడిగా ఏనుగు సైదులు, 3వ వార్డు సభ్యుడిగా అయితగోని సైదులు గౌడ్, 4వవార్డు సభ్యులుగా ఏకుల సుజాత, 5వ వార్డు సభ్యులు గా శ్రీరామ్ సంధ్య, 6వ వార్డు సభ్యులుగా ముశం లావణ్య,7వ వార్డు సభ్యులుగా బొమ్మగాని మహేష్ గౌడ్, 8వ వార్డు సభ్యులుగా గుండు రాంబాబు గౌడ్, 9వ వార్డు



సభ్యులుగా చిక్కుళ్ళ శివాని, 10వ వార్డు సభ్యులుగా ఐతగోని సైదమ్మ, 11వ వార్డు సభ్యులుగా కానుగు శ్రీను , 12వ వార్డు సభ్యులుగా మైనం ఉమా, 13 వ వార్డు సభ్యులుగా యర్కల శశిధర్ గౌడ్, 14వ వార్డు సభ్యులుగా పురకం శ్రీను గెలుపొందారు. కాగా సర్పంచ్ స్థానానికి 4గురు అభ్యర్థి పోటీ పడగా కడమంచి రాధకు 28 ఓట్లు, బుచ్చల నాగమ్మకు 2212 ఓట్లు, ముక్కామల శ్యామలకు 2901, శ్రీపాద పుష్పలతకు 6 ఓట్లు లభించాయి. నాగమ్మ పై శ్యామల 689 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వార్డు సభ్యులలో అత్యధికంగా 188 ఓట్ల మెజార్టీతో ఏకుల సుజాత గెలుపొందగా, అత్యల్పంగా 9 ఓట్ల మెజార్టీతో అయితగోని సైదులు గౌడ్ గెలుపొందారు.

## 25ఏళ్లలో తొలిసారిగా..
## ఉరుమడ్ల సర్పంచ్ పీఠం దక్కించుకున్న కాంగ్రెస్

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త**
:తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్వగ్రామం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో 25ఏళ్ల కాలంలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సాగర్ల భానుశ్రీ సర్పంచ్ గా గెలుపొందింది. గ్రామంలో 2979 ఓట్లుండగా 2729 ఓట్లు పోలయ్యాయి. భానుశ్రీకి 1465 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ మద్దతుదారు సుంకరబోయిన నీలమ్మకు 1205 ఓట్లు వచ్చాయి. దీంతో భానుశ్రీ 260 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించింది. భానుశ్రీ అంగన్వాడీ టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేసి సర్పంచ్ బరిలో నిలిచింది. ఉరుమడ్ల గ్రామంలో మొత్తం పది వార్డులు ఉండగా.. ఏడు వార్డుల్లో కాంగ్రెస్ మద్దతుదారులు, మూడు వార్డుల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు గెలుపొందారు.



## ఎన్నికల అధికారులకు సామాగ్రి పంపిణీ



**పెద్దవూర డిసెంబర్ 13**
పెద్దవూర మండల రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా శనివారం పెద్దవూర మండల హెడ్ క్వార్టర్ లో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు పోలింగ్ పర్సన్స్ కి డి ఆర్ సి సెంటర్ పెట్టి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయనైనది. పోలింగ్ మెటీరియల్ తనిఖీ అనంతరం భోజనాలు పెట్టించి వాహనాలలో పోలీస్ ఎస్కార్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాలకు పంపించడం జరిగింది. 720 మంది పిఓ,ఓపి లు 30 మంది మైక్రో అబ్జర్వర్లు వెబ్ కాస్టింగ్ వారు 28 మంది స్టేజ్ టూ ఆఫీసర్లు తదితరులు ఎన్నికలలో పాలుపంచుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, ఎంపీడీవో,ఉమాదేవి, ఎమ్మార్వోశ్రీదేవి, ఎంఈఓ తరి రాము, ఎంపీవో విజయకుమార్, మాస్టర్ ట్రైనర్లు పాపిరెడ్డి, దేవేందర్, పంకజరెడ్డ్, ఇతర పంచాయతీరాజ్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్ ద్విచక్ర వాహనం,కిలో 120 గ్రాముల గంజాయి స్వాధీనం

**భువనగిరి రూరల్ డిసెంబర్13 ప్రభాతవార్త:**



గంజాయి విక్రయిస్తూ వ్యక్తి పట్టుపడ్డ సంఘటన గూడూరు టోల్ ప్లాజా సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పూర్తి వివరాలిలా హైదరాబాద్ ఎస్టిఎఫ్ ఎక్సైజ్ టీం సమాచారంతో భువనగిరి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా భువనగిరి మండలం అనంతరం గ్రామానికి చెందిన పండుగ భానుచందర్, బొబ్బల నరేందర్ రెడ్డి ఇద్దరూ కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అనుమానితులుగా తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో బొబ్బల నరేందర్ రెడ్డి పరార్ కాగా భానుచందర్ వద్ద కిలో 120 గ్రాముల గంజాయి పట్టుబడడంతో ద్విచక్ర వాహనంతో పాటు భానుచందర్ని అదుపులోకి తీసుకొని ఏ 1గా కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు,ఏ 2గా పరారైన నరేందర్ రెడ్డి పై కేసు నమోదు చేసి నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవిచందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా గంజాయి, డ్రగ్స్ ని విక్రయించిన, నిల్వ వుంచిన, మాదకద్రవ్యాలను, మత్తు పదార్థాలను సేవించినా వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

**రామన్నపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



రెండవ విడత సర్పంచ్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో భాగంగా రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులకు, పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో రాములు సిబ్బంది ఉన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కోవాలి

**ఎన్నికల విధుల్లో 1600 మంది పోలీసులు డీ ఎస్పీ రాజశేఖర్ రాజు**

**మిర్యాలగూడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త**





మిర్యాలగూడ డివిజన్ పరిధిలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. ఆదివారం జరిగే ఎన్నికలకు సబ్ డివిజన్ వ్యాప్తంగా మొత్తం 1600 మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో 7 మంది డీ ఎస్పీలు 25మంది సీఐ లు 80 మంది ఎస్సై లు పాల్గొంటున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో అదనపు పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేస్తామని, పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పీ ఎస్ కి 100 మీటర్ల దూరంలో అభ్యర్థులు తమ ప్రచారం చేసుకోవాలన్నారు. ఎన్నికల విధులకు ఆటంకం కలిగించినా, అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు చేపట్టకూడదని, ఎన్నికల కమిషన్ నిబంధనలు పోలీసుశాఖ సూచనల మేరకు ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించు కోవాలని డీ ఎస్పీ రాజశేఖర్ రాజు ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సిఐలు పిఎన్డి ప్రసాద్, నాగభూషణరావు, ఎస్సైలు ఎం లక్ష్మయ్య, సతీష్, సైదులు, ఏఎస్ఐలు రాములు నాయక్, తోటకూరి మట్టయ్య, తబితా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## నేడే పంచాయతీ రెండో విడత ఎన్నికలు



**త్రిపురారం, డిసెంబర్ 13. ప్రభాతవార్త:.**

గ్రామపంచాయతీ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 14న నిర్వహించనున్న రెండవ విడత ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని సిద్ధం చేశారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలో 8 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంకాగా మిగిలిన 24 గ్రామ పంచాయతీలతోపాటు 208 వార్డులలో ఎన్నికలు నిర్వహిస్తున్నందున శుక్రవారం ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి కంప సాగర్ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం నుండి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయగా వారు వారికి కేటాయించిన ప్రదేశాలకు వెళ్లినట్లు అధికారులు తెలిపారు. 24 మంది స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించే 24 గ్రామపంచాయతీలను 11రూట్లు 4 జోన్లు గా విభజించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ నారాయణ అమిత్**

**త్రిపురారం,డిసెంబర్ 13. ప్రభాతవార్త:.**



గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 14న నిర్వహించనున్న పంచాయతీ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదన పు కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి అన్నారు. శుక్రవారం మండలంలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆయన పరిశీలించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు పనిచేయాలని ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్రమ పద్ధతిలో ఓట్లు వేయించి సజావుగా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. ఓటర్లు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 11 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని ఓటింగ్ సమయంలో తీసుకురావాలన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టి అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, తహశీ ల్దార్ గాజుల ప్రమీల, ఎంఈఓ రమావత్ రవి నాయక్, స్టేజ్ టు రిటర్నింగ్ అధికారులు సిబ్బంది తదితరులున్నారు.

## ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలి

**మిర్యాలగూడ. డిసెంబర్ 13 ప్రభాతవార్త**




నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులను సర్పంచ్ ఎన్నికల్లో ఎన్నుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. డబ్బు మద్యానికి ప్రలోభాలకు గురై ఓటును అమ్ముకోకూడదని సూచించారు. తాత్కాలిక ప్రయోజనాలకు ఓటును అమ్ముకుంటే ఐదు సంవత్సరాలు నష్టపోవాల్సి వస్తుందని ఓటర్లు గుర్తించుకోవాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని సూచించారు. ఇప్పుడు వరకు గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని రెండు సంవత్సరాల పాటు ప్రత్యేక అధికారుల పాలన నడవడంతో గ్రామాలలో సమస్యలు తీవ్రంగా తిష్ట వేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యూచర్ సిటీ మాదిరిగానే ఫ్యూచర్ విలేజ్ గా మార్చేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాల మాదిరిగానే గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ప్రజల కోసం పనిచేసే నాయకులకు గెలిపించుకున్నట్లయితే గ్రామాలు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వినోద్ నాయక్, నాయకులు బొప్పు కోటి రెడ్డి, ఉన్నాం వెంకటేశ్వర్లు నాగయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు

**త్రిపురారం, డిసెంబర్ 13. ప్రభాతవార్త:.**



రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 14న నిర్వహించనున్న ఎన్నికలను ప్రశాంతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసిందని హాలియా సీఐ సతీష్ రెడ్డి, మిర్యాలగూడ టూ టౌన్ సిఐ సోమనర్సయ్యలు అన్నారు. శనివారం స్థానికంగా ఎన్నికల నిర్వహణపై పోలీస్ శాఖ చేస్తున్న బందోబస్తు పై పోలీస్ లకు పాలు సూచనలు చేశారు. మండలంలోని 24 గ్రామపంచాయతీలలో ఎన్నికలు నిర్వహిస్తున్నందున 11 రూట్లు, నాలుగు జోన్లుగా విభజించి 206 మంది పోలీసులు బందోబస్తు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రానికి200 మీటర్ల దూరంలో ప్రజలు ఉండాలని, ఆ పరిధిలో ఎలాంటి ప్రచారాలు చేపట్ట రాదని 100 మీటర్ల దూరం లో ఎలాంటి వాహనాలు నిలపరాదన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలు గుంపులు కూడా వద్దన్నారు. ప్రజలందరూ సహకరించి ఎన్నికలు ప్రశాంత ంగా జరిగేలా చూడాలన్నారు. ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు జరపరాదని చట్టాన్ని అతిక్రమిస్తే ఎన్నికల సమయంలో కేసుల నమోదు కఠిన తరంగా ఉంటాయన్నారు. ఒక్కరోజు ఎన్నికల కొరకు శాంతి భద్రతలకు భంగం కలిగించి పోలీస్ కేసులు పాలు కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కైగూరి నరేష్ తదితరులున్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కోవాలి

**..ఎన్నికల విధుల్లో 1600 మంది పోలీసులు డీ ఎస్పీ రాజశేఖర్ రాజు**

**మిర్యాలగూడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



మిర్యాలగూడ డివిజన్ పరిధిలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. ఆదివారం జరిగే ఎన్నికలకు సబ్ డివిజన్ వ్యాప్తంగా మొత్తం 1600 మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో 7 మంది డీ ఎస్పీలు 25మంది సీఐ లు 80 మంది ఎస్సై లు పాల్గొంటున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో అదనపు పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేస్తామని, పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పీ ఎస్ కి 100 మీటర్ల దూరంలో అభ్యర్థులు తమ ప్రచారం చేసుకోవాలన్నారు. ఎన్నికల విధులకు ఆటంకం కలిగించినా, అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు చేపట్టకూడదని, ఎన్నికల కమిషన్ నిబంధనలు పోలీసుశాఖ సూచనల మేరకు ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించు కోవాలని డీ ఎస్పీ రాజశేఖర్ రాజు ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సిఐలు పిఎన్డి ప్రసాద్, నాగభూషణరావు, ఎస్సైలు ఎం లక్ష్మయ్య, సతీష్, సైదులు, ఏఎస్ఐలు రాములు నాయక్, తోటకూరి మట్టయ్య, తబితా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల డిసెంబర్ 13 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల 33/11 కె.వి. సబ్ స్టేషన్ పరిధిలో 11 కె.వి.నేరేడుచర్ల టౌన్1 ఫీడర్ పరిధిలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కువచ్చే 11 కె.వి లైన్ లో మరమ్మతు పనులు చేపడుతున్నదున స్థానికమున్సిపల్ ఆఫీస్ రోడ్ ,లైబ్రరీ బజార్, పోస్ట్ ఆఫీస్ రోడ్,హుజూర్నగర్ రోడ్ , జానపాడు రోడ్ లలోఈ నెల 14 న ఉదయం 1000గంటల నుండి మధ్యాహ్నం 1200గంటల వరకు విద్యుత్ సరఫరా లోఅంతరాయం ఏర్పడుతున్నందు నవిద్యుత్ గృహ,వ్యాపారవినియోగదారులు సహకరిం చాలని ట్రాన్స్ కో ఏ ఈ కె.సృజన కోరారు

## ఘనంగా వేణుగోపాలుని మాస కళ్యాణం



నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 13

నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ శ్రీ వేణుగోపాలస్వామి మాస కల్యాణోత్సవం శనివారం శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చారణల మధ్య భక్తుల హరి నామస్మరణల మధ్య స్వామి వారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఆలయ చైర్మన్ దంపతులు దోసపాటి ప్రసాద్ విశాల లక్ష్మి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అర్చకులు కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ సర్పంచిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన జేరిపోతుల భరత్ కుమార్ ను ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ దంపతులు, కమిటీ సభ్యులు, అర్చకులు ఘనంగా సన్మానించారు. పూలమాలను,స్వామివారి శేష వస్త్రాలు తో సన్మానించి వేదాశిస్సులు, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని కొలుచుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ప్రతినెల నిర్వహించే మాస కల్యాణం, సుదర్శన హోమం కార్యక్రమాలలో పాల్గొని తమ తమ కోరికలు నెరవేర్చుకునేందుకు స్వామి వారిని కొలుచుకోవాలని ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మరియు అర్చకులు భక్తులను కోరారు. ధనుర్మాసం ఉత్సవం...... ప్రారంభం శ్రీ శ్రీ గోదా రంగనాయక స్వామివార్లకు అత్యంత ప్రీతికరమైన ధనుర్మాస ఉత్సవాలు ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు, చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. ధనుర్మాసం మొత్తం స్వామి అమ్మవార్ల సన్నిధిలో గోత్రనామార్చనలు కూడాలై తదితర ఉత్సవాలలో పాల్గొనదల్చిన భక్తులు మరిన్ని వివరాలకు ఆలయ కమిటీని లేదా అర్చకులను సంప్రదించాలని తెలిపారు.

## డాక్టరేట్ అందుకున్న దుర్గం నగేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్వల్ దుర్గం నగేష్ డాక్టరేట్ అందుకున్నారు. సామాజిక సేవలో చేస్తున్న విశేష కృషికి గాను అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆయనకు ఈ అవార్డును ఇటీవల ప్రకటించింది. శనివారం చెన్నైలో జరిగిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వార్షిక కాన్వోకేషన్లో నగేష్కు యూనివర్సిటీ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ పి.మాన్యువెల్తో పలువురు ముఖ్య అతిథులు ఈ పురస్కారాన్ని అందజేశారు. విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం, హక్కుల సాధన, సామాజిక న్యాయం వంటి రంగాల్లో గత కొన్నేళ్లుగా దుర్గం నగేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ వేదికల దృష్టిని కూడా ఆకర్షించాయని, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పలు సంస్థలతో నగేష్ కలిసి చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకొచ్చాయని కొనియాడారు. నగేష్ మాట్లాడుతూ ఈ గౌరవం నాకు మాత్రమే కాదు సమాజ మార్పు కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి సేవాకారునికి లభించిన గుర్తింపు అని అన్నారు. ఇంత గొప్ప అవకాశం కల్పించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీకి, గత 20 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తించి నాకు ఈ గౌరవం ఇప్పించిన డాక్టర్ మహమ్మద్ ఆరిఫ్ ఉద్దీన్కు, తనను కన్న తల్లిదండ్రులకు, సహకరిస్తున్న సతీమణి ప్రమీలకు, సమతా ఫౌండేషన్ సమతా సైనికుల సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## మేళ్ళచెరువును అభివృద్ధి చేయటమే ఆశయం

మేళ్ళచెరువు డిసెంబర్13ప్రభాతవార్త:



మండల కేంద్రమైన మేళ్ళచెరువులో శనివారం ముమ్మరంగా జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో సర్పంచ్ అభ్యర్థి బచ్చు వద్మావతి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మేళ్ళచెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేయటమే తన ప్రధాన ఆశయమని అన్నారు. విద్యాభివృద్ధికి నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలందిస్తానని, నిరుపేద గ్రామప్రజలకు వైద్య సహాయ సహకారము అందిస్తానని, గ్రామపురవీధులన్నింటికి సిమెంట్ రోడ్లు వేయిస్తానని, మురికికాలువల నిర్మాణాలు చేయిస్తానని వీధిలైట్లు, మంచినీటి సరఫరా, గ్రామపరిశుభ్రత, మొక్కలపెంపకం పట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటానని అన్నారు. గ్రామప్రజలందరికి ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ పూర్తిస్థాయిలో సహాయ సహకారములు అందిస్తానని అఖండ మేజార్టీతో తనను గెలిపించాలని ఇంటింటా కోరుతూ ప్రచార కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారకార్యక్రమములో బంధుమిత్రులు, వార్డుల అభ్యర్థులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి గుర్తింపుకార్డు తెచ్చుకోవాలి

మేళ్ళచెరువు డిసెంబర్13ప్రభాతవార్త

గ్రామపంచాయితీల ఎన్నికల సందర్భముగా రాష్ట్ర ఎన్నికల సంఘ నియమావళి, నిబంధనల ప్రకారము ప్రతిఒక్క ఓటరు పోలింగ్ కేంద్రానికి తమతమ గుర్తింపుకార్డులతో రావాలని శనివారం ఎన్నికల అధికారులు కోరారు. ఎన్నికలసంఘం సూచించిన ప్రకారము 18రకాల గుర్తింపుకార్డులలో ఏదైన ఒకదానిని చూపించి ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఆధార్కార్డు, పి.హెచ్.సి.గుర్తింపుకార్డు, డ్రైవింగ్లైసెన్స్, ప్రభుత్వముఇచ్చేహెల్త్కార్డు, ఉపాధి హామీ పథకం కూలీలకు ఇచ్చే జాబ్కార్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు ఉద్యోగులకు జారీచేసిన ఐడెంటీకార్డులు, ఫోటో కూడిన పట్టాదారుపాసుపుస్తకము, బ్యాంకులు, కోఆపరేటివ్ సంస్థలు, ఉద్యోగులకు ఇచ్చే గుర్తింపుకార్డులు, కార్మికశాఖజారీచేసిన ఫోటోకూడిన ఆరోగ్యభీమాకార్డు, మాజీ సైనికులు, వితంతువులు, వృద్దాప్య, వికలాంగుల పెన్షన్ పుస్తకములు, పెన్షన్ పత్రములు, ఫోటోతోకూడిన రేషన్కార్డు, ఫోటోతోకూడిన కులధృవీకరణపత్రము, దివ్యాంగుల ధృవపత్రము లలో ప్రజలకు ఇంట్లో అందుబాటులో ఉన్న ఒక గుర్తింపుకార్డు మాత్రమే పోలింగ్ కేంద్రానికి తీసుకురావాలని అధికారులు కోరారు.

## సిపిఐ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి



గరిడేపల్లి డిసెంబర్13 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు కోరారు. శనివారం గరిడేపల్లి ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని గానుగబండ, రంగాపురం గ్రామాల్లో పోటీ చేస్తున్న సిపిఐ మద్దతి ఇచ్చిన సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నిరంతరం కార్మిక కర్షక సమస్యలపై నిలబడి పోరాటం చేస్తున్న ఎర్రజెండా బిడ్డలు కడియాల పద్మ, కట్టా కళ్యాణి లను ఈ ఎన్నికల్లో గెలిపించి నీతికి నిజాయితీకి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలకు మారుతూ పొద్దుపొడిస్తే ఒక పార్టీ పొద్దుగూకితే మరొక పార్టీ తరఫున పోటీ చేస్తున్న వారు కేవలం ఎన్నికలలో లబ్ధి పొందటానికి మాయమాటలు చెప్పి ఓటర్లను మోసం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. అటువంటి వారి మాటలకు మోసపోకుండా సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. సిపిఐ మద్దతిచ్చిన సర్పంచ్ వార్డు సభ్యులకు బి ఆర్ ఎస్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, మాస్ లైన్ పార్టీలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, మండల సిపిఐ కార్యదర్శి కడియాల అప్పయ్య, సహాయ కార్యదర్శి పోటు బుజ్జిబాబు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముఖ్య జానయ్య, ఎల్లావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## నేరేడుచర్ల మండలంలో 437 పోలింగ్ సిబ్బంది

## 16 గ్రామపంచాయతీలు, 151 వార్డులు

నేరేడుచర్ల డిసెంబర్ 13 ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఈనెల 17న మూడవవిడత నేరేడుచర్ల మండలంలో జరగనున్న ఎన్నికలకు 437 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు ఎండిఓ సోమసుందర్ రెడ్డి తెలిపారు, ఎండిఓ తెలిపిన వివరాల ప్రకారం మండలంలో 19 గ్రామ పంచాయతీలకు 3 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికగా మిగిలిన 16 గ్రామపంచాయతీలకు 151 వార్డులకు ఎన్నిక జరుగుతుందన్నారు, 151 పోలింగ్ ఆఫీసర్లు, 186 అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు, మరో 100 మంది రిజర్వు సిబ్బందిని నియమించారు, మండలాన్ని 5రూట్లుగా మూడు జోనులుగా విభజించారు, మొత్తం 20639 మంది ఓటర్లు, పురుషులు 9982, మహిళలు 10657 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు

## నేడు శ్రీ గంగాభవాని ఆలయంలో పునర్ నిర్మాణమహోత్సవాలు



నేరేడుచర్ల డిసెంబర్13 ప్రభాతవార్త

నేరేడుచర్లమున్సిపాలిటీ పరిధిలోని జానపహాడ్ రోడ్డు లో గల పురాతన శ్రీ గంగా భవాని ఆలయాన్ని ఆలయ ధర్మకర్త కంభం సీతారామరెడ్డి 13 లక్షల వ్యయంతో పునర్ నిర్మాణం చేసిన సందర్భంగా ఈనెల 14న విశేష పూజా కార్యక్రమాల నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు, లింగాల వేద పండితులు బ్రహ్మశ్రీ ఇరువంటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలోనందు,ఉదయం 6 గంటల నుండి తోరణ సేవ,గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాసన, రక్షాబంధన, మండపావాహన, అమ్మవారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం, మహానివేదన,మహా పూర్ణాహుతి ప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పునర్ నిర్మాణ మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు,

## వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

మేళ్ళచెరువుడిసెంబర్13 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదా భూనీళా సమేత శ్రీవేంకటేశ్వ రస్వామి ఆలయములో శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీ కళ్యాణవేంకటేశ్వరస్వామి, ప్రియానగర్లో గల శ్రీకోదండరామస్వామి ఆలయాలలో శనివారం సంధర్భముగా శ్రీ విష్ణుసహస్రనామ పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణభజనలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, శ్రీరామ్ చంద్రమూర్తి, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్కుమారా చార్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పోలీసు కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన ఈఓ వెంకట్రావ్



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 13,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం కొండపైన గల పోలీస్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన ఈఓ వెంకట్రావ్. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ విధానాన్ని సమీక్షించారు. అనంతరం సిసి కెమెరాల నందు బస్ స్టాండ్ ప్రాంతం, ప్రసాద వితరణ జరుగుతున్న ఆలయ ఎగ్జిట్ ద్వారం ప్రాంతం పర్యవేక్షించారు. కొన్ని ప్రాంతాల్లో భక్తుల రద్దీ నియంత్రణ ఏర్పాట్లను గమనించి, అక్కడ ఉన్న సమస్యలను గుర్తించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సజావుగా దర్శనం, ప్రసాద వితరణ జరిగేలా సంబంధిత విభాగాలకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలను తక్షణమే జారీ చేసి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఈఓ ఆదేశించారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే పల్లెలు అభివృద్ధి : ప్రభుత్వ విప్





**మోటకొండూర్, డిసెంబర్ 13, ప్రభాత వార్త:**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీతోనే పల్లెలు అభివృద్ధి చెందుతాయని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మూడవ విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని గ్రామాలైన అరెగూడెం: పేరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్, దిల్వార్పూర్: గొలన ఆంజనేయులు,ఇక్కుర్తి: కందుల స్వామి, మాటూరు: జెన్నె సిద్ధులు,తేర్యాల; మంత్రి లత స్వామి, అమ్మనబోలు: క్యాసాగల్ల సునీతా మల్లేష్ , చామపూర్: వాకిటి లింగరెడ్డి,చందేపల్లి: బోట్ల నగేష్ . చాడ : ఆకుల శీను,వారికి కేటాయించిన గుర్తుల పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మెజార్టీ తో గెలిపించాలని కోరారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ గత పది ఏండ్లుగా బి అర్ ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి కి నోచుకోలేదని అన్నారు .కాంగ్రెస్ ప్రజా పాలన వచ్చిన వెంటనే నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు,ఉచిత విద్యుత్, రుణామపి లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచ్,వార్డు మెంబర్ లుగా గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధి అవుతుందని అన్నారు . కాంగ్రెస్ పార్టీకి బారి మెజారిటీ ఇచ్చి అభ్యర్థులు గెలిపిస్తే మండలంలోని పలు గ్రామాలకు దత్తత తీసుకుని అభివృద్ధి చేస్త అని హామీ ఇచ్చారు. మండలం లోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారానికి బీర్ల ఐలయ్య కి గ్రామస్తులు,మహిళలు, కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవ రెడ్డి,మండల అధ్యక్షుడు గంగపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు,సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్,కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు బోయినీ జాన్సి, అమ్మనబోల్ అద్యక్షుడు శీల బాలకృష్ణ యాదవ్, క్యాసగల్ల చందు,చామాపూర్ , వల్లాల నవీన్ యాదవ్ ,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి, ,సురేందర్, రెడ్డి, చందపల్లి నెమ్మని సుబ్రహ్మణ్యం, సివిల్ కాంట్రాక్టర్ సుధగాని మల్లేష్ గౌడ్, బోప్పిడి మల్లారెడ్డి, నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నో ఫ్లయింగ్ జోన్ గా యాదగిరి కొండ. ఎగురుతున్న డ్రోన్ ను స్వాధీనం

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 13, ప్రభుతావార్త:**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వయంభువుగా కొలువైన యాదిగిరిగుట్ట దేవస్థానం కొండపై ప్రాంతాన్ని నో ఫ్లయింగ్ జోన్ గా పరిగణిస్తున్నారు. దేవస్థానం భద్రత శాంతిభద్రతలు వంటి వాటిని తీసుకొని ఈ చర్యలు తీసుకున్నారు, ఈ విషయం తెలియక కొంతమంది డ్రోన్లు ఎగరేస్తున్నారు. తాజాగా శనివారం లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం కొండపైన ఒక డ్రోన్ ఎగురుతున్నట్లు గుర్తించారు.వెంటనే ఆ డ్రోన్‌ను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ విషయమై కేసు నమోదు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. దేవస్థానం కొండపై ప్రాంతం నో ఫ్లయింగ్ జోన్ గా పరిగణించబడుతుంది. ఆలయ కొండపై,పరిసర ప్రాంతాలలో డ్రోన్‌లను ఎగరవేయడం, డ్రోన్‌ల ద్వారా షూటింగ్ చేయడం కఠినంగా నిషేధించబడింది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. దేవస్థానం భద్రత, శాంతి భద్రతలు, ఆలయ పవిత్రతను దృష్టిలో ఉంచుకొని, అందరూ ఈ విషయమును తప్పనిసరిగా పాటించాలని తెలియజేయడమైనది.

## పేదోడికి పెద్ద గ్రామపంచాయతీ బాధ్యతలు.

### సేవ, సహాయ కార్యక్రమాలే అందెలమెక్కించాయి.

### ఏదో ఒక పదవి దక్కించుకుంటున్న బిజెపి.

**... రాజాపేట, డిసెంబర్ 13 ప్రభాతవా**



మండల కేంద్రమైన రాజపేట సర్పంచి పదవి కోయ మధును వరించింది. దశాబ్ద కాలానికి పైగా ఆయన చేసిన సేవలు సహాయ కార్యక్రమాలు పెద్ద గ్రామపంచాయతీకి ప్రథమ పౌరునిగా నిలబెట్టాయి. జైశ్రీరామ్ ఫౌండేషన్ పేరుతో దాతల సహకారంతో 170 కుటుంబాలకు పైగా ఆపద సమయంలో ఆర్థిక సాయాన్ని అందజేసేందుకు కోయ మధు ముందున్నాడు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆయన చేసిన సేవలు అమోఘం. అనాథలకు అభాగ్యులకు అండగా ఉండి ఊతం ఇవ్వడంతో పాటు సాయం చేశారు. బిజెపి పార్టీ అండతో ఆయన సర్పంచి పదవిని దక్కించుకున్నాడు. జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్ని తానై ఎన్నిక కోసం అహర్నిశలు కృషి చేశాడు. పార్టీ క్యాడర్ యువత కోయ మధు గెలుపు కోసం శ్రమించారు. దీంతో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల ను ఓడించి ఆయన సర్పంచి అయ్యాడు. కాగా కోయ మధు అతి చిన్న వయసులో సర్పంచ్ కావడం మరో విశేషం. దీంతో రాజాపేట మండలంలో నాలుగు దశాబ్దాల కాలానికి పైగా సర్పంచి లేక ఎంపిటిసి పదవులను బిజెపి దక్కించుకుంటూ వచ్చింది. దీంతో జిల్లా రాష్ట్రస్థాయిలో రాజపేట బిజెపి పార్టీ విషయంలో ప్రత్యేక స్థానం కల్పించుకుంది. ప్రజల రుణం తీర్చుకుంటా : సర్పంచిగా ఆదరించిన రాజపేట ప్రజల రుణం తీర్చుకుంటానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా నెరవేరుస్తానని, కేంద్ర మంత్రుల సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులను రాజపేటకు తెస్తానని సర్పంచి కోయ మధు అన్నారు. ఓటేసి గెలిపించిన ప్రజలకు సహకరించిన నాయకులకు అందరికీ ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

## రికార్డు స్థాయి మెజారిటీతో రంగ నరేష్ గెలుపు

**రాజాపేట డిసెంబర్ 13 ప్రభాతవా**



రాజాపేట మండలం పాముకుంట సర్పంచ్ గా రంగా నరేష్ రికార్డు స్థాయి మెజారిటీతో ఘన విజయం సాధించాడు. మొత్తం 1677 ఓట్లకు గాను 1522 ఓట్లు పోలయ్యాయి. ఐదుగురు సర్పంచి స్థానానికి పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రంగ నరేష్ 1113 ఓట్లు వచ్చాయి. సమీప అభ్యర్థి చిందం కనకయ్యకు 245 రాగుల రాజుకు 92 ఓట్లు, కాకల్ల నవీన్ కు 20 ఓట్లు, రంగ తిరుపతికి నాలుగు ఓట్లు వచ్చాయి. దీంతో రంగ నవీన్ 888 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందాడు. పాము కుంట చరిత్రలోనే భారీ మెజార్టీ కావడం పట్ల రంగా నరేష్ ఓటర్లకు కృతజ్ఞతలు చెప్పారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల క్షేమం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ప్రత్యేక నిధులు గ్రామానికి రప్పిస్తానని అన్నారు.

## విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అంత్యక్రియలో పాల్గొన్న ప్రముఖులు

**రాజాపేట డిసెంబర్ 13 ప్రభాతవా**

రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాపోలు హన్మంతారెడ్డి అంత్యక్రియలు స్వగ్రామం పాము కుంటలో శనివారం జరగగా పలువురు ప్రముఖులు పాల్గొని నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆలేరు యూనిట్ అధ్యక్షులు చింతకింది మల్లయ్య, ప్రధాన కార్యదర్శి పరిగల రాములు, ఉపాధ్యక్షులు రామనర్సయ్య, అసోసియేట్ అధ్యక్షులు బల్ల దామోదర్, సభ్యులు గుండు జగన్మోహన్, బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్ లు పాల్గొని పార్తివ దేహానికి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ వృత్తిలో హనుమంత రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసి కొనియాడారు.




## రఘునాథపురం సర్పంచికి సన్మానం

**రాజాపేట డిసెంబర్ 13 ప్రభాతవార్త**



రాజాపేట మండలం రఘునాథపుర గ్రామ సర్పంచిగా ఎన్నికైన పల్లె సంతోష్ గౌడ్ ను పలువురు శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్ బిఆరెస్వి ఆలేరు నియోజకవర్గం సెక్రటరీ జనరల్ మోత్కుపల్లి బాలకృష్ణ నేమిల యూత్ అధ్యక్షుడు వరిమట్ల బాలకృష్ణ యూత్ నాయకులు సూధం నవీన్లున్నారు.

## కృతజ్ఞతా కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచ్ మధు

**రాజపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



రాజపేట సర్పంచ్ గా ఎన్నికైన కోయ మధు శనివారం కృతజ్ఞతా కార్యక్రమాన్ని చేపట్టారు. రాజపేట లోని పలు వార్డులలో శుక్ర శనివారాలలో తిరుగుతూ ఓటర్లకు చేతులెత్తి దండం పెట్టి కృతజ్ఞత చెప్పగా కోయ మధును పూల మాలలు శాలువలతో సత్కరించి బాణాసంచా కాల్చుతూ స్వాగతం పలికారు మిఠాయి తినిపించారు సంతోషం వ్యక్తం చేశారు. అన్ని తానై భుజాన వేసుకొని గెలిపించిన జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు.

## సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఐలయ్య


**రాజాపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



రాజపేట మండలం కాల్వపల్లి సర్పంచిగా ఎన్నికైన ఇంజ లక్ష్మి, ఉప సర్పంచ్ కళ్లెం పాండరి లను శాలువాతో సత్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభినందించారు. శనివారం కల్వపల్లి గ్రామానికి వచ్చిన ఆయన నూతనంగా ఎన్నికైన సర్పంచి ఉపసర్పంచి వార్డు సభ్యులను అభినందించారు. పార్టీ టికెట్టు ఇచ్చి ఆశీర్వదించినందుకు బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు చెబుతూ శాలువతో సత్కరించారు.

## సిపిఐ పార్టీలో పెంట రమేష్ చేరిక

**రాజాపేట, డిసెంబర్ 13 ప్రభాతవా**



భారత దేశం లో సిపిఐ పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా రాజాపేట మండల కేంద్రానికి చెందిన పెంట రమేష్ పార్టీ లో శనివారం చేరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిగుల్ల లింగం ఆధ్వర్యంలో కండువా కప్పుకున్నారు . ఈ సందర్భంగా పెంట రమేష్ మాట్లాడు తూ , భారత కమ్యూనిస్ట్ పార్టీ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, సామాజిక పురోగతి కోసం పోరాడుతున్న శ్రామిక ప్రజల కోసం పోరాడే పార్టీ అయినందుకు పార్టీ లో పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మూల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్


మోతె..డిసెంబర్ 13 ప్రభాత వార్త.

.గ్రామ పంచాయతీ ఎన్నికలనుపకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూర్యాపేట్ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచించారు.శనివారం స్వస్తిక్ ఫంక్షన్ హాల్ లో ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ సందర్శించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ఓటరు జాబితా వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లు అన్ని ఓపెన్ అవుతున్నాయో లేదో చెక్ చేసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకుని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు.సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, చివరిగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు ముందుగా బస్సులను



పంపించాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలన్నారు. త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయే దారుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో ఆంజనేయులు తాసిల్దార్ వెంకన్న ఆర్ఐ లు కరుణాకర్ రెడ్డి, రమేష్, పంచాయతీ కార్యదర్శులు, జీపిఒ లు ,ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

సూర్యాపేట



వార్త

## ప్రశాంతంగా జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

తుంగతుర్తి . డిసెంబర్ 13. ప్రభాత వార్త.



చలకుర్తి లో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో వచ్చే విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశపరీక్ష కోసం శనివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షా కేంద్రంలో 199 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 166 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించినట్లు మండల విద్యాధికారి బోయిని లింగయ్య తెలిపారు పరీక్ష నిర్వహణకు ఒక చీఫ్ సూపరింటెంట్ 12 మంది ఏం ఇన్విజిలేటర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయం తో ప్రణాళిక ప్రకారం పనిచేయండి

.సెల్ ఫోన్స్, వాటర్ బాటిల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు, మంట ప్రేరేపిత వస్తువులు అనుమతించవద్దు.

సూర్యాపేట, డిసెంబర్13, ప్రభాతవార్త:



రెండవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల బందోబస్తుకు చివ్వెంల మండల పరిధిలో విధులకు హాజరౌతున్న సిబ్బందికి సూచనలు చేసిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు. రెండో విడత మండల పరిధిలో ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి చివ్వెంల మండల కేంద్రంలో గల వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ నందు విధుల నిర్వహణపై బ్రీఫింగ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు జిల్లా ఎస్పీ నర్సింహ ఐపిఎస్ గారు హాజరై సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ గారు తెలిపినారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటినిరక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఎస్పీ గారు స్పష్టం చేశారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్దతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లోకి రానివ్వోద్దు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు. లెక్కింపు ప్రక్రియ సమయంలో అప్రమత్తంగా ఉండి వార్డు ల వారీగా అభ్యర్థులను లెక్కింపు కేంద్రం నుండి కొద్ది దూరం కుర్చోబెట్టాలి, లెక్కింపు జరిగే వార్డుల అభ్యర్థులను సర్పంచ్ అభ్యర్థులను, అనుమతి కలిగిన ఏజెంట్లను మాత్రమే అనుమతించాలి, ఎన్నికల అధికారి సూచనలు పాటించాలి.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ కోరారు.ఎస్పి వెంట అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, వెంకటయ్య, రామారావు, స్థానిక ఎస్ఐ, విధులు నిర్వహణకు వచ్చిన సిబ్బంది ఉన్నారు.

## సర్పంచ్ ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే

తుంగతుర్తి . డిసెంబర్ 13. 13. ప్రభాత వార్త.



మండల పరిధిలోని అన్నారం బిఆర్ఎస్ పార్టీగ్రామ సర్పంచిగా ఎన్నికైన కుంచాల శ్రీనివాస్ రెడ్డిని శనివారం హైదరాబాదులోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అభినందించారు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు ఈ కార్యక్రమంలో దొంగరి శ్రీను ,రామకృష్ణా రెడ్డి, వీరారెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,సోమశేఖర్ ,శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# నేడే రెండో విడత పంచాయతీ పోరు

..మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా పోలింగ్ కు సర్వం సిద్ధం .. తేలనున్న 241 సర్పంచ్ 1832 వార్డు సభ్యుల భవితవ్యం .. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లిన సిబ్బంది

మిర్యాలగూడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

నేడు జరుగనున్న రెండో విడత పంచాయతీ పోరుకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా పది మండలాల్లో మొత్తం 281 సర్పంచ్, 2408 వార్డులు ఉండగా, ఏకగ్రీవాల అనంతరం 241 సర్పంచ్ స్థానాలకు, 1832 వార్డు సభ్యులకు ప్రత్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. మిర్యాలగూడ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రంతో పాటు వేములపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల సెంటర్లను సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ శనివారం పరిశీలించి పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఎన్నికల సిబ్బంది బ్యాలెట్ బాక్స్ లు ఎన్నికల సామాగ్రి తీసుకొని తమకు కేటాయించిన పీ ఎస్ లకు పోలీస్ బందోబస్త్ నడుమ తరలి వెళ్లారు. .. మిర్యాలగూడ డివిజన్లో మండలాల వారీగా ఎన్నికలు జరుగనున్న గ్రామాల వివరాలు...... అడవిదేవులపల్లి మండలంలో 13 సర్పంచ్ స్థానాలు ఉండగా రెండు ఏకగ్రీవం కాగా మిగిలిన 11 స్థానాలతో పాటు, 91 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి.అదేవిధంగా అనుములలో 24 సర్పంచ్ స్థానాలకు 4 ఏకగ్రీవం కాగా 19 స్థానాలకు ఎన్నికలు జరగనుండగా మరొక గ్రామమైన పేరూరులో ప్రజలు నామినేషన్ వేయకపోవడంతో అక్కడ ఎన్నిక నిలిచిపోయింది. అనుములలో 202 వార్డులు ఉండగా 50 ఏకగ్రీవం కాగా 138 స్థానాలకు, దామరచర్లలో 35 సర్పంచ్ స్థానాలు ఉండగా 1 స్థానం ఏకగ్రీవం కాగా 34 స్థానాలకు, 302 వార్డులు ఉండగా 83 ఏకగ్రీవం కాగా 219 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మాడ్గులపల్లిలో 27 సర్పంచ్ స్థానాలు ఉండగా 5 ఏకగ్రీవం కాగా 21 స్థానాలకు ఎన్నికలు జరగనుండగా ఇందుగుల గ్రామంలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నిక నిలిచిపోగా 228 వార్డుల్లో 43 ఏకగ్రీవం కాగా 177 స్థానాలకు, అదేవిదంగా మిర్యాలగూడ మండలంలో 46 సర్పంచ్ స్థానాలకు రెండు ఏకగ్రీవం కాగా 44 స్థానాలకు, 394 వార్డులకు గాను 58 ఏకగ్రీవం కాగా 336 స్థానాలకు ఎన్నిక జరుగనుంది. నిడమనూరులో 28 సర్పంచ్ స్థానాలకు, 258 వార్డులకు 36 ఏకగ్రీవం కాగా 218 స్థానాలకు, పెద్దవూరలో 28 సర్పంచ్ స్థానాలకు 4 ఏకగ్రీవం కాగా 24 స్థానాలకు, 244 వార్డులకు గాను 42 స్థానాలు ఏకగ్రీవం కాగా 202 స్థానాలకు, త్రిపురారంలో 32 సర్పంచ్ స్థానాలు ఉండగా 8 ఏకగ్రీవం కాగా 24 స్థానాలకు, 270 వార్డులకు గాను 90 ఏకగ్రీవం కావడంతో 180 స్థానాలకు, తిరుమలగిరి (సాగర్) లో 35 సర్పంచ్ స్థానాలు ఉండగా 12 ఏకగ్రీవం కాగా 23 స్థానాలకు, 288 వార్డులకుగాను 128 ఏకగ్రీవం కాగా 159 స్థానాలకు, వేములపల్లిలో 12 సర్పంచ్ స్థానాలకు, 116 వార్డులకు గాను రెండు ఏకగ్రీవం కాగా 114 స్థానాలకు నేడు ఎన్నికలు జరగనున్నాయి. కాగా మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా మొత్తం 281 సర్పంచ్ స్థానాలు, 2408 వార్డులు ఉండగా 38 సర్పంచ్ స్థానాలు, 553 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. కాగా మిగిలిన 241 సర్పంచ్ స్థానాలకు, 1832 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ ప్రక్రియ ముగిసాక, 3 గంటల తర్వాత కౌంటింగ్ అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్, మండల ఎన్నికల సహాయ అధికారి శేషగిరి శర్మ, డి ఏ ఓ శ్రీనివాస్ శర్మ, ఇన్చార్జి ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్, ఏ డి ఏ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎంఈఓ బాలు నాయక్, డిటి ప్రవీణ్ కుమార్, ఎన్నికల ట్రైనర్ గుడిపాటి కోటయ్య యాదవ్, ఎంపీ ఓ మాతంగి రమేష్, జోనల్ ఆఫీసర్ వరలక్ష్మి, సూపరింటెంట్ పీ కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# నేడే రెండో విడత పోలింగ్

జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్

మధ్యాహ్నం రెండు గంటల నుండి సర్పంచ్, వార్డు స్థానాలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం

హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ బ్యూరో: డిసెంబర్ 13..

రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత హనుమకొండ జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం రోజున జరగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్ పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఐనవోలు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, వేలేరు, పరకాల మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామగ్రితో ఆయా మండలాల్లోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పోలింగ్ కేంద్రాలలో ఆదివారం జరగనున్న పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో రెండో విడతలో ఎన్నికలు జరుగుతున్న ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**రెండో విడత ఎన్నికలకు సంబంధించిన వివరాలు**

హనుమకొండ జిల్లాలో రెండో విడతలో ఈనెల 14న( ఆదివారం రోజున) ఐదు మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో మొత్తం ఓటర్లు 1,28,315 ఉన్నారు. ఇందులో పురుషులు 62692, మహిళలు 65621, ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఐదు మండలాల్లో మొత్తం గ్రామ పంచాయతీలు 73, వార్డులు 694 ఉన్నాయి. రెండో విడతలో వార్డులు, సర్పంచ్ స్థానాలు కలిపి ఏకగ్రీవ గ్రామపంచాయతీలు 5 ఉన్నాయి. ఒక గ్రామపంచాయతీకి సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీలు 67 ఉండగా ఇందులో పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు 248 కాగా పోటీలో ఉన్న వార్డు సభ్యుల అభ్యర్థులు 1442 మంది ఉన్నారు. మొత్తం వార్డులు 694 ఉండగా ఇందులో ఏకగ్రీవమైన వార్డులు 120 ఉన్నాయి. పోలింగ్ జరిగే వార్డు స్థానాలు 574 ఉన్నాయి. ఐదు మండలాల్లో మొత్తం పోలింగ్ కేంద్రాలు 658, ప్రిసైడింగ్ అధికారులు 658,ఓపివోలు 961(మొత్తం పిఓ, ఓపిఓలు 1619), 23మంది మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ




**కేసముద్రం, డిసెంబర్ 13, ప్రభాతవార్త,**

మండలంలోని విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు లక్కాకుల ఐలయ్య ఇటీవల మరణించగా ఆయన కుటుంబ సభ్యులను సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శనివారం పరామర్శించారు. ఐలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో వంశీ, అనిల్, అజయ్ పాల్గొన్నారు.

# సమాజంలో మహిళలపై, పిల్లలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**డిసెంబర్ 13, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్**

:సమాజంలో మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న హింస, మరియు అక్రమ రవాణా నివారణ కోసం మై ఛాయిస్ ఫౌండేషన్ పనిచేస్తోంది అని ఫౌండేషన్ హెడ్ ఆఫ్ ఇంటర్వెన్షన్స్ అధినేత్రి పి. చోరగుండి అన్నారు స్థానిక హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆమె మాట్లాడుతూ ఈ సంస్థ తన కార్యక్రమాలను ఆపరేషన్ పీస్ మేకర్ మరియు ఆపరేషన్ రెడ్ అలర్ట్ ద్వారా అమలు చేస్తోంది అని అన్నారు. ఆపరేషన్ పీస్ మేకర్ గృహ హింసను నివారించడంపై దృష్టి పెట్టి, సురక్షితమైన కుటుంబ వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. అవగాహన, కౌన్సెలింగ్ సహాయం మరియు న్యాయ-సామాజిక సేవలకు అనుసంధానం అందిస్తుంది. గృహ హింసకు జాతీయ హెల్ప్‌లైన్ 9333404141 అందుబాటులో ఉంది అని అన్నారు. ఆపరేషన్ రెడ్ అలర్ట్ పిల్లల అక్రమ రవాణా నివారణ కోసం సమాజంలో అవగాహన కల్పిస్తుంది.




సేఫ్ విలేజ్ కార్యక్రమాల ద్వారా కుటుంబాలు మరియు యువతను అప్రమత్తం చేస్తుంది అని అన్నారు. ట్రాఫికింగ్‌కు సంబంధించిన సహాయానికి టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 18004198588 అందుబాటులో ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మై ఛాయిస్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ జన్ను క్రాంతి, సీనియర్ కౌన్సిలర్ యం. రత్న శ్రీ, సెంటర్ కో ఆర్డినేటర్ జి రీనా, అసిస్టెంట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి. మోనిక, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి. భావన, మై ఛాయిస్ ఫీల్డ్ ట్రైనర్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా చిర్ర ఏకాంతం గౌడ్

**కేసముద్రం, డిసెంబర్ 13, ప్రభాతవాకే**



సముద్రం మండల కేంద్రంలో శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ ను స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ విద్యారంగంలో చెరగని ముద్ర వేసిన ప్రముఖ విద్యావేత్త చిర్ర యాకాంతం గౌడ్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తన స్వగ్రామమైన నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు. కాగా శని వారం ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి తనవంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.

# నూతన డీఈవో ను కలిసిన టి ఆర్ టి ఎఫ్ నాయకులు



**డిసెంబర్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హనుమకొండ జిల్లా నూతనంగా డి ఈ ఓ గా బాధ్యతలు చేపట్టిన గిరిరాజ్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా టిఆర్టిఎఫ్ జిల్లా నాయకులు కలిసి శాలువా మరియు బొకేతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ టి ఎఫ్ చీఫ్ ప్యాట్రన్ లక్కిరెడ్డి సంజీవరెడ్డి, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ లూనావత్ నరేందర్ నాయక్, జిల్లా అధ్యక్షులు గుండు సదానందం, అధ్యక్షులు బాసిరి రాజి బాపురావు, మరియు ఎస్. రవీందర్ కలిసి పలు అంశాలపై డీఈఓ తో చర్చించడం జరిగింది. డీఈఓ కూడా సమస్యల సాధన పట్ల టి ఆర్ టి ఎఫ్ యొక్క సహకారం కావాలని, అట్లాగే తనవంతు సహకారం అందిస్తానని, జిల్లాలో ఉన్నటువంటి విద్యా సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు.

# కాంగ్రెస్ సర్పంచ్ ల గెలుపుతోనే గ్రామాల అభిరుద్ధి

**కొత్తగూడ డిసెంబర్ 13 ప్రభాత వార్త :**



కాంగ్రెస్ సర్పంచ్ ల గెలుపు తోనే గ్రామాల అభిరుద్ధి చెందు తయాన్ని గ్రామీణ పంచాయితీ రాజ్ శాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం మండలంలోని గుంజేడు ముసలమ్మా దేవాలయంలో స్థానిక సంస్థలో గ్రామ పంచాయితీలలో కాంగ్రెస్స సర్పంచ్ లు గెలువాలని ప్రత్యేక పూజలు చేశారు. మండలం లోని 24 గ్రామ పంచాయితీలలో ఆరు గ్రామ పంచాయితీలు కార్లయి, కోనాపురం, సాదిరెడ్డిపల్లి, మొండ్రాయి గూడెం, ఎంచగూడెం, రేన్య తండా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవం సర్పంచ్ అభ్యర్థులకు మంత్రి చేతుల మీదుగా శాలువాలు కప్పి అభినదించారు. మిగతా 18 గ్రామ పంచాయితీల సర్పంచ్ అభ్యర్థు లను గెలిపించాలని ప్రచారంలో ప్రభుత్వం చేసిన పథకాలను ప్రజలకు తెలుపుతూ అధికారంలో వచ్చిన నుండి మండలంలో వందల కొద్ది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. కొత్తగూడ మరియు గంగారం మండలాలకు 1000 ఇందిరమ్మ ఇచ్చా ను అని అన్నారు. ప్రతి గ్రామానికి బి ఆర్ ఎస్ 10 సంవత్సరాలలో అభివృద్ధి ఏమాత్రం చేయలేదని అన్నారు.18 గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి లను గెలిపించాలని ప్రచారం కు వచ్చిన మంత్రి సీతక్క కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలు ఇచ్చిన మాట కు కట్టు బడి పని చేస్తున్నా అని అన్నారు. కొత్తగూడ, గంగారం రోల్ మాడల్ మండలాలుగా తీర్చి దిద్దుతానని అన్నారు. బి ఆర్ ఎస్ అభ్యర్థు లను ఓటు వేస్తే మురిగి పోవుడే తప్పా, దేనికి ఉపయోగం లేదని అన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు , గూడూరు సర్కిల్ సిఐ సూర్య ప్రకాష్ , ఎస్సై రాజకుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగం వదిలాడు-సర్పంచ్‌గా గెలిచాడు

నాడు పదవికి, నేడు ఉద్యోగానికి రాజీనామా

**గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పంచాయతి పోరులో నిలిచిన యువకుడిని సర్పంచ్ పదవి వరించింది. ఒకప్పుడు ఏ గ్రామంలోనైతే ఎంపిటిసి సభ్యుడిగా పని చేసాడో మళ్లీ అదే గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేసాడు ఆ యువకుడు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని తీగలవేణి గ్రామానికి చెందిన దారావత్ రవి పంచాయత్‌రాజ్ శాఖలో తాను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి పంచాయతి ఎన్నికల బరిలో నిలిచాడు. అధికార కాంగ్రెస్‌పార్టీ మద్దతుతో ఎన్నికల్లో తలపడిన రాజు తన సమీప ప్రత్యర్థిపై 73 ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు. గతంలో 2014లో జరిగిన స్థానిక ఎన్నికల్లో తీగలవేణి ఎంపిటిసి స్థానానికి పోటీ చేసి విజయం సాధించిన రాజు ప్రజాప్రతినిధిగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న సమయంలోనే ప్రభుత్వ ఉద్యోగం రావడంతో తన పదవికి రాజీనామా చేసి ఉద్యోగంలో చేరాడు. తెలంగాణ ప్రత్యేకరాష్ట్ర ఉద్యమ సమయంలో అతని సోదరుడు శ్రీనివాస్ ఆత్మబలిదానానికి పాల్పడగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు తీసుకున్న నిర్ణయంలో భాగంగా రాజుకు ప్రభుత్వ ఉద్యోగం లభించింది. ఇంతకాలంగా ఆ ఉద్యోగంలో కొనసాగుతున్న రాజు పంచాయతి ఎన్నికలపై దృష్టి సారించి ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రామ సర్పంచ్ బరిలో నిలిచాడు. గెలుపు సాధించాడు. ఆనాడు ఎంపిటిసి పదవికి రాజీనామా చేసి ఉద్యోగంలో చేరిన రాజు ఈరోజు మళ్లీ ఉద్యోగానికి రాజీనామా చేసి సర్పంచ్ పదవిని దక్కించుకోవడం ప్రత్యేకతను సంతరించుకుంది. అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేయడమే తన లక్ష్యమంటున్నాడు రాజు.

# గ్రామాల్లో జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం

-ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి ఓట్ల కోసం అభ్యర్థన
-సాయంత్రమైందంటే ముక్కా చుక్కతో ఎర
-చలి ఉన్నప్పటికీ ఇంటింటి ప్రచారం
-హోరెత్తిస్తున్న మైకుల్లా మోత
-పట్టణంలో ఉంటున్న ఓటర్ల కోసం ఆరా

చెన్నారావుపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం మండలంలో జోరుగా సాగుతుంది.ఎన్నికల్లో భాగంగా మండలంలోని 30 గ్రామ పంచాయితీల్లో ఒకటి ఏకగ్రీవం కాగా 29 గ్రామాల్లో ఎన్నికలు ఈనెల 17న జరుగనున్నాయి.ఇందులో భాగంగా ఈ నెల 9న నామినేషన్‌ల ఉపసంహరణ అనంతరం అదేరోజు అభ్యర్థులకు గుర్తులు కేటాయించబడ్డాయి.మరుసటి రోజు నుంచే అభ్యర్థుల ప్రచారం మందకోడిగా సాగినా క్రమేనా ఊపందుకుంది.తుది ఘట్టానికి మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో బరిలో నడిచిన సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష బీఆర్ఎస్ తో పాటు బిజెపి, ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ గుర్తులతో ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు.




**-చలి ఉన్నప్పటికీ ఇంటింటి ప్రచారం...:** కాగా ప్రస్తుతం చలికాలం. ఆపై తీవ్రమైన చలిని లెక్క చేయక అభ్యర్థులు తెల్లవారకముందే గుర్తులతో ఇంటింటి ప్రచారం చేపడుతున్నారు. తమకు కేటాయించిన గుర్తులపై ఓటు వేయాలని ఓటర్లను ప్రాధేయ పడుతున్నారు. మహిళా అభ్యర్థుల సైతం తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

**సాయంత్రం అయితే చుక్క ముక్కతో ఎరా...:**కాగా స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ప్రచారం తారస్థాయికి చేరుకుంటుండగా ఓటర్లను ఆకర్షించేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు పడరాని పాట్లు పడుతున్నారు. సాయంత్రం అయిందంటే చుక్కా ముక్కతో ఓటర్లకు ఎరవేస్తూ తమ వైపు లాగేసుకుంటున్నారు. నేరుగా కొంతమంది పానీయాలను, మద్యం బాటిల్లను, చికెన్ ముక్కలను ఇండ్లకే పంపిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.

**-హోరెత్తేస్తున్న మైకుల్లా మోత.... :** ఉదయం నుంచి సాయంత్రం వరకు అభ్యర్థులు మైకుల మోతతో హోరెత్తిస్తున్నారు. తమ ప్రస్థానం పలుకుబడి పార్టీలను కలుపుకొని రూపొందించిన పాటలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రచార రధాలు తిరుగుతున్నాయి.

**-పట్టణాల్లో ఉంటున్న ఓటర్ల కోసం ఆరా...**కాగా గ్రామాల్లో ఎక్కువమంది ప్రజలు ఉపాధి , ఉద్యోగం వంటి అవకాశాల కోసం పట్టణాల్లో నివసిస్తుంటారు. వారి కోసం ఆయా పార్టీల అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. వార్డు నుండి మొదలుకొని సర్పంచ్ స్థాయి వరకు ఒక్కొక్కరి పేర్లను నమోదు చేసుకొని మొబైల్ ఫోన్ల ద్వారా సంభాషిస్తూ వారిని మచ్చిక చేసుకునే పనులు కొనసాగిస్తున్నారు. రవాణా చార్జీలతో పాటు ఇతర ఖర్చులు తామే భరిస్తామంటూ అభ్యర్థులు వారిని ప్రదక్షణం చేసుకుంటున్నారు.ఏదేమైనా గ్రామాల్లో ఎన్నికల కోలాహలం స్పష్టంగా కనిపిస్తుంది.

## మృతుని కుటుంబానికి పరామర్శ

నెక్కొండ,డిసెంబర్ 13,ప్రభాతవార్త



నెక్కొండ పట్టణానికి చెందిన బొమ్మెరబోయిన కిరణ్ అనిల్‌ల తల్లి మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల హరిప్రసాద్ పార్థివాదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.వారి వెంట పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరాబోయిన రమేష్, ఆంజనేయస్వామి, దేవస్థానం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు,రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి,8వ వార్డ్ సభ్యులు చల్లా విష్ణు వర్ధన్ రెడ్డి రావుల నర్సింహా రెడ్డి, కదురు సాంబయ్య, జగన్, కక్కెర్ల శ్రీనివాస్, పెద్దకాసు మల్లయ్య, చల్లా చందు రెడ్డి, నేతుల సారంగం, బండి చిన్ని, కక్కెర్ల నాగయ్య, దుర్గాల అశోక్, బాల్నే ప్రశాంత్ తదితరులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బ్యాలెట్ పత్రం నమూనాపై అధికారులకు ఫిర్యాదు

చెన్నారావుపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలోని సర్పంచ్ అభ్యర్థి బ్యాలెట్ నమూనాపై బిఆర్ఎస్ నాయకులు శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు.దీనిపై చర్యలు తీసుకోవాలంటూ వారు ఎంపీడీవో ఎన్నికల అధికారి వెంకట సాయి శివానంద్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ బరిలో మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులు ఉన్నారన్నారు. వారికి కేటాయించిన గుర్తులు ఉన్న బ్యాలెట్ పేపర్ వరుసగా కాకుండా పక్కపక్కన వచ్చేలా ముద్రించారన్నారు. దీనివల్ల రెండు ప్రధాన పార్టీల అభ్యర్థుల గుర్తులు పక్కపక్కనే వచ్చాయన్నారు.దీంతో బ్యాలెట్ పేపర్ మడిచినప్పుడు శిరా మరకలు మరో గుర్తుపై పడి ఓటు చెల్లకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా వరుస క్రమంలో క్రింద రావాల్సిన ఏడో నెంబర్ గుర్తు రెండో నెంబర్ పక్కనే రావడంతో గందరగోళానికి గురయ్యే పరిస్థితి ఉందన్నారు.ఈ విధానం వల్ల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి నష్టం జరుగుతుందన్నారు.అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకే ఇలా చేశారని వారు ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వరుస క్రమంలో ఉండే బ్యాలెట్ పేపర్ ఉపయోగించాలన్నారు.కాగా ఇదే విషయంపై ఎంపీడీవో మాట్లాడుతూ ఈ విషయం తమ పరిధిలోకి రాదని డిపిఓనీ గాని కలెక్టర్‌ను గానీ సంప్రదించాలని సూచించారు.

## రెండవ విడుత పంచాయితీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

దుగ్గొండి,డిసెంబర్ 13,ప్రభాతవార్త



రెండవ విడుత పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ఎన్నికల అధికారులు సిద్దంగా ఉండాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు.మండల కేంద్రంలో శనివారం హైస్కూల్లో పోలింగ్ సామాగ్రి కేంద్రాన్ని పరిశీలించారు.అధికారులకు పలు సూచనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా చేయాలన్నారు.దుగ్గొండి మండలంలోని దేశాయిపల్లి,వెంకటాపురం గ్రామాల్లో హరిత పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పంచాయితి ఎన్నికల్లో 33 గ్రామపంచాయితీలకు గాను 92అభ్యర్థులు బరిలో నిలిచారు.282 వార్డులకు 577 అభ్యర్థులు బరిలో నిలిచారు.నారాయణ తండ గ్రామపంచాయితీ సర్పంచ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.33 గ్రామ పంచాయితీల్లో సిబ్బంది రిటర్నింగ్ అధికారులు 33,ప్రోసింగ్ అధికారులు 274,ఓపిఓ ఆదర్ పోలింగ్ అధికారులు 323,జోనల్ అధికారులు నలుగురు,మైక్రో ఆబ్జర్వర్ ఏడుగురు,641 సిబ్బంది,155మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారన్నారని,282 పోలింగ్ స్టేషన్లకు గాను 641మంది సిబ్బంది పని చేస్తున్నారని ఎంపిడిఓ లెక్కల అరుంధతి తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి,మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రావు, నోడల్ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## వార్డెన్ వీరన్న పై చర్యలు తీసుకోవాలి



నర్సంపేట, డిసెంబర్ 13,ప్రభాతవార్త

పుచ్చిపోయిన కూరగాయలను తీసుకొచ్చి విద్యార్థులకు వండిస్తున్న ఎస్సీ హాస్టల్ వార్డెన్ వీరన్న పై చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్డిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జన్ను రమేష్, చుక్క ప్రశాంత్ అన్నారు.శనివారం ఏఐఎఫ్‌డి ఎస్ ఆధ్వర్యంలో నర్సంపేటలోని ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్‌ను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం బాలురు హాస్టల్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కిచెన్ రూమ్‌లో ఉన్నటువంటి కూరగాయలను పరిశీలించగా టమాటాలు దోసకాయ వంకాయలు మొత్తం పుచ్చిపోయి పురుగులు ఉన్నాయని అన్నారు.ఈ రకమైనటువంటి కూరగాయలను తక్కువ ధరకు వస్తున్నాయని తీసుకువచ్చి కుళ్ళిన కూరగాయలను విద్యార్థులకు వండిస్తున్నారని వారు వాపోయారు.ఈ విధంగా చేయడం వలన విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తాయని అదేవిధంగా ఫుడ్ పాయిజన్లు అవుతాయని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను చదివిస్తుంటే వారికి మంచి భోజనం అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు భావించి హాస్టల్లో చేర్పిస్తే కనీసం ఏమాత్రం ఆలోచించకుండా విద్యార్థులకు ఈ రకమైన కూరగాయలు తెచ్చి వండివడమనేది సరికాదని అన్నారు.కిచెన్ రూమ్ కూడా శుభ్రం లేదని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వార్డెన్ బీరన్న పై చర్యలు తీసుకోవాలని అన్నారు.లేనియెడల పెద్ద ఎత్తున ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఏఐఎఫ్ డిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలి

నర్సంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త



నిబద్ధతతో పని చేస్తూ నిస్వార్థంగా గ్రామ అభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ కోరారు.శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి సర్పంచ్ ఎలక్షన్లలో నేడు జరగబోయేటువంటి ఎలక్షన్లలో, 17తారీకు జరగబోయేటువంటి సర్పంచ్ ఎలక్షన్లలో బీసీ ఎస్సీ ఎస్టీ మంచి నాయకున్ని చూసి ఎన్నుకోవాలని,మచ్చ లేనటువంటి నాయకుని ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడతా మనీ హామీ ఇస్తున్నటువంటి మంచి నీతి నిజాయితీపరులు గల అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు.ఎప్పుడైనా కూడా బీసీ రాజ్యాధికార సమితి యొక్క సంపూర్ణ మద్దతు మీకు ఉంటుందని,అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు గెలుపొంది ఆ తర్వాత కూడా ఈ తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావాలని అటువంటి దృఢ సంకల్పంతో ముందుకు పోవాలన్నారు.

## దొంగల హల్ చల్

ఖానాపురం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రంలో దొంగలు హల్చల్ సృష్టిస్తున్నారు.శనివారం ఖానాపురం మండల కేంద్రంలోని రామాలయంలో హుండీలో ఉన్న నగదును దొంగలించిన సంఘటన చోటు చేసుకున్నట్లు ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.శ్రీరాముని ఆలయంలో ఉన్న హుండీ అపహరించి దానిలో ఉన్న నగదు రూపాయలు రెండువేలను దొంగలించి అట్టి హుండీని ఆలయంలో ఉన్నటువంటి యాగశాలకు సమీపంలో పడవేసి వెళ్లినట్లు వారు తెలిపారు.ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు.

# పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ

**మోతె డిసెంబర్ 13 ప్రభాత వార్త..**

మోతె మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ అన్నారు. శనివారం మండలం లోని సిరికొండ గ్రామంలోని పోలింగ్ కేంద్రం ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను సమీక్షి ంచి, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలు, ఆంక్షలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్రమబద్ధంగా వరుసలో నిలబడి ఓటు వేయాలని, ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చి



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై రామారావు, మోతె ఎస్సై అజయ్, ఎస్సై సైదులు, అర్మ్డ్ ఎస్సైలు అశోక్, సాయిరాం , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# బీబీనగర్ మండలంలో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**30 గ్రామపంచాయతీల్లో ఓటింగ్ కు 256 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు.**
**77 మంది సర్పంచ్, 481 మంది వార్డు అభ్యర్థులు పోటీలో నిలిచారు**



**.బీబీనగర్, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

:బీబీనగర్ మండలంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. శనివారం పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్



అధికారులకు అవసరమైన ఎన్నికల సామగ్రిని పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న 34 గ్రామపంచాయతీలలో నాలుగు పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మిగిలిన 30 గ్రామపంచాయతీలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఇందుకోసం మొత్తం 256 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 40,996 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ అధికారులు సామగ్రిని సంబంధిత గ్రామపంచాయతీలకు తరలించి, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేయడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 77 మంది సర్పంచ్ అభ్యర్థులు, 481 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

# పోలింగ్ ప్రక్రియను సంబంధిత అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలి

**.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**
**వలిగొండ డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

రెండవ విడత పోలింగ్ ప్రక్రియను సంబంధిత అధికారులు సమర్ధవంతంగా, సమన్వయంతో నిర్వహించాలిఅని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం గ్రామ పంచాయతి ఎన్నికల్లో భాగంగా రెండవ విడత ఎన్నికలు జరగనున్న వలిగొండ మండలం కేంద్రంలో పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల డ్యూటీ లు వేసిన అధికారులందరూ వచ్చారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. హాజరు కాని వారిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది అందరూ పోలింగ్ సామగ్రి అయిన బ్యాలెట్ బాక్స్ లు సులభంగా ఓపెన్ అవుతున్నాయ లేదా చూసుకోవాలన్నారు. మీ గ్రామ పంచాయతీ కి సంబంధించిన బ్యాలెట్ పేపర్లు , స్వస్తి గుర్తు స్టాంపు, ఫారం 9 వచ్చాయా అని చెక్ చేసుకోవాలన్నారు. ముందుగా ఓటర్ లిస్ట్ ఇక్కడే క్షుణ్ణంగా పరిశీలించి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలన్నారు . పోలింగ్ కేంద్రానికి వెళ్లగానే అన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రం బయట గుర్తుల



తో పోలీ ఉండే ఫారం9 అతికించాలని తెలిపారు. ఓటర్ లు అందరూ రెండు బ్యాలెట్ పేపర్లు బ్యాలెట్ బాక్స్ లో వేస్తున్నారా లేదా క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పోలింగ్ పూర్తి అయినా పోలింగ్ సామగ్రిని విధిగా రిసెప్షన్ సెంటర్ లో అందజేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఏ ఒక్క పేపర్ కూడా వదలకుండా తీసుకొని రావాలన్నారు. పోలీస్ సిబ్బంది పోలింగ్ కేంద్రంలో కి ఓటర్ లు ఫోన్ లు తీసుకురాకుండా చెక్ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు గుంపులు గా ఉండకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల విధులు అధికారులందరూ భాధ్యతతో నిర్వహించి సజావుగా జరిగేలా చూడాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన భోజనాన్ని పరిశీలించి స్వయంగా కలెక్టర్ సిబ్బందికి వడ్డించారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జలపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా పోలీస్ బందోబస్తుతో వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

**ఎస్ ఎఫ్ ఐ**
**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 13**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ మహాసభ శనివారం కర్రెం రవి కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభ కు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్, నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో గాని రాష్ట్రం వ్యాప్తంగా యూనివర్సిటీ ల లో విద్యార్థి సంఘాల ఎలక్షన్స్ నిర్వహించాలని అన్నారు .అలాగే మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయంకి 1000 కోట్లు బడ్జెట్లో కేటాయించాలని, యూనివర్సిటీలో ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు రెగ్యులర్ చేయాలని, విద్యార్థి సమస్యల గురించి ఇలా అనేక సమస్యలు, హాస్టలు, కాలేజీలు సమస్యల గురించి ఎస్ఎఫ్ఐ ముందుంటుందని అన్నారు. ప్రభుత్వం చేతుల్లో ప్రైవేటీకరణ ఉందా లేదా ప్రవేట్ కంపెనీల చేతుల్లో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. యూనివర్సిటీలు బాగుపడాలంటే ఉస్మానియాకి వెయ్యి కోట్లు బడ్జెట్ కేటాయించినట్లు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి కూడా 1000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని విన్నవించారు. ఎస్ఎఫ్ఐ నాటి నుండి నేటి వరకు ఎలా ఉందో వివరించారు. విద్యార్థులు నైపుణ్య లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి , ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ సమాజంలో పేద విద్యార్థుల కోసం న్యాయం కోసం ధర్మం కోసం పోరాడుతారని, యూనివర్సిటీ సమస్యల, ఇలా అనేక విద్య సమస్యలు ఆ సమస్యలను ఎలా నెరవేర్చాలి అనే అంశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు నవదీప్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు అఖిల్, మధు , వినోద్, అశోక్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364